ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

డిసెంబర్ 25, 2005

ఇ-మెయిల్

తోకలేని పిట్టకు నె"ట్టెక్కు"లు

Happy Birthday

హ్యాపీ బర్త్ డే

(25.12.2005 నుంచి 31.12.2005

టి. సౌమ్య
1సం॥, డిసెంబర్-2004
పుష్పరాణి-సాంబశివరావు
హైదరాబాద్

సుహన నుజహత్
3సం॥, 2512.2002
అస్మాబేగం-అబ్దుల్ హమీద్
పతేనగర్-మెదక్

షేక్ ఆఫ్రిన్
2సం॥, 25.12.2003
కౌసర్-సుభాని
ఆరెంపుల-ఖమ్మం

కె. లావణ్య
5సం॥, 25.12.2000
లక్ష్మి-శ్రీనాథరావు
తుమ్మవీధి-శ్రీకాకుళం

ఎం. సాయి పూజిత(డాలి)
26.12.2002
రేణుకావతి-తిరుపతి
మిడ్జిల్-మ॥నగర్

ఎ. శ్రీలాస్య
5సం॥, 26.12.2000
బాలమణి-బాలరాజు
సిద్దిపేట-మెదక్

ఎ. జాహ్నవి
2సం॥, 26.12.2003
రమ-రమేష్
అడిక్‌మెట్-సికింద్రాబాద్

జి. సాయి ఆశ్రిత
1సం॥, 27.12.2004
పద్మ-శ్రీనివాస్
ఆల్వాల్-హైదరాబాద్

షైని
1సం॥, 27.12.2004
ఆశ-భాస్కర్
పాల్వంచ-ఖమ్మం

జాహ్నవి
2సం॥, 2712.2003
జ్యోతి-హరిప్రసాద్‌రెడ్డి
పట్టాభిపురం-గుంటూరు

ప్రభు తేజ
8సం॥, డిసెంబర్-1997
లక్ష్మి-నాగరాజు
బసవన్నపాలెం-ప్రకాశం

పి. నవీన్‌కుమార్
3సం॥, 27.12.2002
దానమ్మ-నరసింహారావు
పొదిలి-ప్రకాశం

కె. సరయ
2సం॥, 28.12.2003
అనిత-వెంకట శివరావు
మండెపూడి-గుంటూరు

కె. కమల్‌రాజ్
6సం॥, డిసెంబర్-1999
ఇందు-నాంచారయ్య
మచిలీపట్నం-కృష్ణా

ఎ. అమృత
1సం॥, 30.12.2004
గౌరి-కిష్ణమోహన్
ఆముదాలవలస-శ్రీకాకుళం

ఉదయ భాస్కర్
2సం॥, 29.12.2003
విజయకుమారి-హనుమంతరావు
యర్రబాలెం-గుంటూరు

విద్యాసాగర్
డిసెంబర్-31
కృపావతి-చంద్రహాస్
పామర్రు-కృష్ణా

జి. జశ్వంత్‌రాల్ఫ్
3సం॥, డిసెంబర్-2002
బ్యూలా-శ్యాంబాబు
మార్కాపురం-ప్రకాశం

సాయిసుధ-కృష్ణవేణి
7సం॥, డిసెంబర్-1998
రాము-తిరుపతి
ఖమ్మం

నితిన్ కుమార్
2సం॥, డిసెంబర్-2003
సీతల్-నరేందర్
మక్తల్-మ॥నగర్



ఉస్మానుద్దీన్
3సం॥, డిసెంబర్-2002
షాహినా-ఇస్రాఉద్దీన్
పాకాల-చిత్తూరు

మన అతిథి గురించి...



పేరు	:	తిపిర్నేని శివాజీరావు (టి.శివాజీరావు)
పుట్టిన తేదీ	:	1932, జనవరి 2
జన్మస్థలం	:	ముదినేపల్లి, కృష్ణాజిల్లా
విద్య	:	ఎం.ఎస్. (టెక్సాస్) ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్
వృత్తి	:	ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల పర్యావరణ నిపుణుల సంఘం సభ్యులు, యుజిసి పర్యావరణ అధ్యయన సంఘం ఛైర్మన్, పలు విశ్వవిద్యాలయాల గౌరవ ప్రొఫెసర్
నచ్చిన వ్యక్తి	:	పర్యావరణ పరిరక్షణకు పోరాడే వ్యక్తులందరూ. దానికోసం విశేష కృషి సల్పిన ఇందిరాగాంధీ.
నచ్చని అంశం	:	మేధావులు, విద్యావేత్తలు పర్యావరణ పరిరక్షణ ద్వారా ప్రజాసంక్షేమానికి పాటుపడకపోవడం
హాబీలు	:	పర్యావరణంపై తాజా సమాచారాన్ని సేకరించి, ప్రజలను జాగృతులను చేయడం

పర్యావరణ పరిరక్షణా విలువలతో మెలగాలి

ప్రకృతిలో ఉన్న సమస్త జీవరాశులు, మానవులు వారు ఆధారపడే పాడిపంటలు సహజ సంపద, వాతావరణాన్ని ప్రభావితం చేసే గాలి, నేల, నీరు, వెలుగు ఇవన్నీ సమతుల్యంగా ఉంటే మానవుడు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో, శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లుతాడు. అయితే, ఆధునిక ప్రపంచంలో మానవతా విలువలు, వాటికి ముఖ్యమైన జీవిత పరమార్థం లోపిస్తోంది. ఇది పలు అనర్థాలకు దారి తీస్తోంది. ప్రకృతిలో అన్ని జీవరాశులూ పరిణామక్రమంలో ఎలా ఎదుగుతూ వచ్చాయో, అలాగే మనుషులు కూడా వానరజాతి నుంచి మానవ జాతిలోకి అడుగుపెట్టిన తరువాత ప్రపంచంలో ఉన్న అన్ని జీవరాశులతో అన్యోన్యంగా ఉంటూ, లాలించి, ప్రేమించి జీవితాన్ని సుఖమయం చేసుకున్నారు. ఇది మానవజాతి పూర్వార్థం. తరువాత ప్రపంచ జనాభా పెరిగిపోవడంతో జీవితావసరాలు పెంచుకోవడంవల్ల మానవులు తమ సహజమైన మానవత్వాన్ని కోల్పోయి, వ్యాపార సరళి నేర్చుకున్నారు. స్వార్థం పెరిగింది. జాతులపైనా, దేశాలపైనా ఆధిపత్యాన్ని పెంచుకోవడం ప్రారంభించారు. తన సంపదను పెంచుకోవడం కోసం విచక్షణారహితంగా పశుపక్ష్యాదులు, అరణ్యాలను ధ్వంసం చేస్తున్నారు. మిగతా జాతుల ప్రజలపైనా, బడుగు దేశాలపైనా ఆధిపత్యం కోసం పోరాడుతూ అణచివేయడమే కాకుండా ఏకంగా తుడిచిపెట్టేసి వారి వనరులను దోచుకుంటున్నారు. వారి సంపదను, వనరులను విషతుల్యం చేస్తున్నారు. సంపన్న దేశాలు ఎరవేసే కొద్ది సౌకర్యాలకు బడుగుదేశాల రాజకీయవేత్తలు, అధికారులు తమ సొంత ప్రజానీకానికి, సంస్కృతికి, ప్రకృతికి ఎనలేని ద్రోహం చేస్తున్నారు. సదాశయాలు, రుజువర్తన, దేశభక్తి, ప్రజాసేవానురక్తి, ప్రజా సంక్షేమం కోసం నిస్వార్థంగా పాటుపడాల్సిన రాజకీయ వ్యవస్థ దురాశ పెంచుకొని, దానిని నెరవేర్చుకోవడానికి నైతిక విలువలను భ్రష్టు పట్టిస్తోంది. సంఘానికి ఆదర్శప్రాయంగా కొన్ని విలువలు పాటిస్తూ మిగతావారిచేత కూడా పాటింపజేయాల్సిన మేధావులు, విద్యావేత్తలు కూడా ప్రలోభాలకు గురి కావడం విచారకరం. తద్వారా భావితరాల జీవితాలను అంధకారంలోకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇది క్షమించరాని నేరం. ఇటువంటి దురాగతాలను అదుపు చేయాలంటే నీతివంతులైన విద్యావేత్తలు, సాంఘిక సేవానురక్తిగల పెద్దలు, స్వచ్ఛంద సంస్థలు, పత్రికాధిపతులు, న్యాయవ్యవస్థ ముందుకు రావాలి. పాఠశాల విద్యార్థుల నుంచి విశ్వవిద్యాలయాల విద్యార్థుల వరకూ సామాజిక భవిష్యత్తును, శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని పర్యావరణానికి జరుగుతున్న అన్యాయాన్ని, అక్రమాలను అదుపు చేయాలి. లేకపోతే ప్రజా జీవితానికి ఎనలేని కీడు జరుగుతుంది.

తిపిర్నేని శివాజీరావు

ఇంకా...

టపా ... 2
టర్నింగ్‌పాయింట్ 4
సలహాలు ... 5
ఇంటి సంగతులు ... 6
క్యాంపస్ ఛాట్ ... 10
సినిమా కబుర్లు ... 11
బాలనేస్తాలు ... 12
అట్టమీది కథ ... 14
మనసా తెలుసా 19
సెన్సూ... కామన్ సెన్స్ 20
రంగస్థలి ... 21



నేర్చుకుందాం రా 7
అల్లికలు... జాగ్రత్తలు

సీరియల్ 8
మాధవి

కథ 18
పుత్రరత్నం

ఆరోగ్యం ... 17
అవీ... ఇవీ ... 22
విజ్ఞానవీచిక ... 23
కొత్త పుస్తకాలు ... 24

నచ్చుతోంది

'స్నేహ' పేరుకు తగ్గట్లుగా మాకెంతో స్నేహంగా మారింది. చక్కటి అనుభూతిని కలుగజేస్తోంది. 'ఇంటి సంగతులు' శీర్షికలో 'ఇంత చలిలోనూ' చాలా బాగుంది. మా కాలేజీలో ఖాళీ సమయం దొరికినప్పుడల్లా మేం స్నేహ మేగజైన్ చదువుతున్నాం. మా విద్యార్థులందరికీ కాంపస్ ఛాట్ నచ్చుతోంది. మా కోసం చక్కటి శీర్షికలను ప్రవేశపెట్టినందుకు కృతజ్ఞతలు.

కె స్వప్న, డి ఊహ,
కారేపల్లి ఇంజనీరింగ్ కాలేజీ, ఖమ్మం.



ఎంతో అద్భుతంగా

మేం స్నేహ అభిమానులం. ప్రతి వారం ఎంతో అద్భుతంగా స్నేహను మాకందిస్తున్నారు. కృతజ్ఞతలు. ఇంటి సంగతులులో బతుకమ్మ పండుగ గురించి ఇవ్వడం బాగుంది. ఇలాంటివే స్నేహ ద్వారా ఇంకా మాకు అందిస్తారని ఆశిస్తున్నాం.

హేనాథ్, మీనా, అప్పర, కృష్ణ దేవులపల్లి, రాణి, జగన్నాథ్, భారతి, నరసింహారావు, లక్ష్మి, రావి, గిరిధర్, ఎల్లోరా (ఈ మెయిల్ ద్వారా)

అలరిస్తున్నాయి

అట్టమీది కథ అమరావతి ఆతిథ్యంలో కాలచక్ర అంశం గురించి వివరంగా తెలుసుకున్నాం. కాలచక్ర అంటే ఏమిటి? మూడు చక్రాల కాల చక్ర... శ్రీ కాలచక్ర తదితర విషయాలన్నీ మాకవగతమయ్యాయి. ఒక చారిత్రక అంశాన్ని స్పృశించడం, పాఠకులకు పరిచయం చేయడం అభినందనీయం. ఓ మంచి పుస్తకం శీర్షిక మాకు బాగా నచ్చింది. దీని వల్ల సంబంధిత పుస్తక విశేషాంశాలన్నీ తెలుసుకునే వీలుంటుంది. ఉన్న శీర్షికలన్నీ వేటికవే ప్రత్యేకంగా అమరి, పోటాపోటీగా మమ్మలను అలరిస్తున్నాయి. సలహాలు లాంటి శీర్షికను విద్య, ఆరోగ్య సంబంధ అంశాల వైపు నుంచి ప్రవేశపెట్టడానికి ప్రయత్నించండి.

నేమాన సుభాష్ చంద్రబోస్,
శ్రీ సరస్వతి మహల్ రోడ్, శ్రీకాకుళం టౌన్ - 1

తెలుసుకున్నాం

చరిత్రకు సంబంధించిన విషయాలను టర్నింగ్ పాయింట్‌లో వివరిస్తున్నారు. మనుషులు ఏసుక్రీస్తును ఎందుకు నమ్ముకోవాలి. క్రైస్తవంలో ఉన్న సత్యం ఏమిటి? అనే అంశాలను బైబిల్‌లో తెలుసుకోవచ్చు. క్రైస్తవులు పవిత్రమైన జీవితాన్ని గడపాలనీ, మనుష్యులందరికీ ఆదర్శంగా ఉండాలనీ చెబుతుంది క్రైస్తవం. దీనికి విరుద్ధంగా కొంతమంది మతగురువులు విలాస జీవితాన్ని గడుపుతున్నారు. పాప పరిహారానికి పత్రాలు మార్కెట్లో పోప్ విరివిగా అమ్మారు. ఈ సంఘటన మత విప్లవానికి ముఖ్యకారణమని తెలుసుకున్నాం. మొట్టమొదటగా అచ్చుయంత్రాన్ని తయారు చేసి, బైబిల్‌ను అచ్చు వేసి విప్లవం సృష్టించిన శాస్త్రజ్ఞుడు జాన్ గూటెన్ బర్గ్ అని తెలుసుకున్నాం. అచ్చు యంత్రం తెచ్చిన విప్లవం అంటూ మంచి సమాచారాన్ని మా ముందుంచిన స్నేహకు క్రిస్టమస్ శుభాకాంక్షలు.

కర్రా వర ప్రసాద్, యలమర్రు కంద్రిక, కృష్ణాజిల్లా.

హ్యాట్సాఫ్

పిల్లల అభిరుచులు, ఆలోచనలు వివిధ వయస్సులలో వివిధ రకాలుగా ఉంటాయి. వాటికనుగుణంగా తల్లిదండ్రులు ఎలా ప్రవర్తించాలి మరియు ఎలా ప్రవర్తించకూడదు అనే విషయాన్ని 'మనసా తెలుసా' శీర్షికలలో సరళంగా, స్పష్టంగా వివరించడం హర్షణీయం. అంతేకాదు ప్రతి పాఠకుడూ తనలోని వ్యక్తిత్వ లోపాలను తెలుసుకోవడానికీ, సవరించుకోవడానికీ, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవడానికీ ఈ శీర్షిక ద్వారా అందిస్తున్న సలహాలు, సూచనలు ఎంతగానో దోహదం చేస్తున్నాయడంలో సంశయం లేదు. ఈ శీర్షికకు నా హ్యాట్సాఫ్.

అనుగోజు నాగబ్రహ్మం, చిలుకూరు, నల్లగొండ జిల్లా.

గర్వకారణం

అట్టమీది కథ అమరావతి ఆతిథ్యంలో కాలచక్ర చాలా బాగుంది. జనవరి ఐదు నుంచి 16వరకు గుంటూరు జిల్లా అమరావతిలో నిర్వహించే ప్రార్థనలు భారత ప్రజానీకానికే గర్వకారణం. బుద్ధం శరణం గచ్ఛామి, ధర్మం శరణం గచ్ఛామి, సంఘం శరణం గచ్ఛామి అన్న విశ్వ బుద్ధ ప్రభోదన ఈ సంచికకే హైలెట్. ఈ సంచికలో వచ్చిన మిగతా విశేషాలన్నీ ఆనందాన్నివ్వడంతోపాటు ఆలోచింపజేశాయి.

సిరిపురపు రామ కోటేశ్వరరావు, ఎనికేపాడు

గమనించండి

చివరి అట్ట లోపలి పేజీలో రుచి శీర్షికలో మెంతి కూర రొట్టెలు ఉండవలసిన చోట పులిబొంగరాలు చేసే విధానం, పులిబొంగరాలు చేసే విధానం దగ్గర మెంతికూర రొట్టెలు చేసే విధానం రాశారు. అంటే ఇది తారుమారుగా అచ్చయింది. గమనించండి.

పి. ప్రభాకర రావు, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, హైదరాబాద్

రూ.510/- ల ఇంగ్లీష్ కోర్సు రూ.150/- కే

హిందీ, తమిళం, కన్నడం మరియు మలయాళం స్పీకింగ్ ఇలా ఎన్నో కోర్సులు ఉచితం!

కోర్సుకి ఉపయోగపడే 4 ఉచిత పుస్తకాలు

లేటెస్ట్ టెక్నాలజీ సహాయంతో



మొత్తం మూడు డివిజన్ల ప్రత్యేక ఇంగ్లీష్ కోర్స్

రూ.150/-కే

ఇవన్నీ!

డివిజన్-1	డివిజన్-2	డివిజన్-3	
రూ.130/-	రూ.170/-	రూ.210/-	రూ.510/-

డివిజన్-1 ABCD ల నుంచి ఇంగ్లీష్ చదవటం, రాయటం, నేర్పుతూ, ప్రతి ఒక్కరికీ కావలసిన స్థాయిలో స్టాండర్డ్ ఇంగ్లీష్ నేర్పబడుతుంది. ఈ కోర్స్ ఫీజు రూ.130/-

డివిజన్-2 తప్పులు లేకుండా ఇంగ్లీషు రాయుటకు కావలసిన ఆంగ్ల వ్యాకరణం పరిపూర్ణంగా సులభ సూత్రాలతో చాలా ఈజీగా నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ.170/-

డివిజన్-3 ఎంతో సులభంగా, ఏ సందర్భంలోనైనా తడబడకుండా, తప్పులు లేకుండా, మంచి నీళ్ళు తాగుతున్నట్లుగా మంచి ఇంగ్లీషు మాట్లాడటం నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ.210/-

4 కోర్స్ గిఫ్ట్ పుస్తకాలు ఫ్రీ
(5 ఇన్ 1 పాకెట్ సైజులో)

1. వర్డ్ పవర్ (ఆంగ్ల పదాల అద్భుత శక్తి)
2. లెటర్ రైటింగ్ ప్రాక్టీస్ (ఇంగ్లీష్‌లో ఉత్తరాలు వ్రాసే పద్ధతి)
3. వెర్బ్స్ డిక్షనరీ (క్రియలు - వాటి రూపాలు)
4. సినానిమ్ & యాంటొనిమ్స్ డిక్షనరీ (ఆంగ్ల సమాన పదాలు & వ్యతిరేక పదాలు)

Free 12 రోజుల్లో 12 భాషలు Free
(12 ఇన్ 1 పాకెట్ సైజులో)



1. హిందీ స్పీకింగ్ కోర్సు
2. తమిళ్ స్పీకింగ్ కోర్సు
3. కన్నడ స్పీకింగ్ కోర్సు
4. మలయాళం స్పీకింగ్ కోర్సు
5. బెంగాలీ స్పీకింగ్ కోర్సు
6. మరాఠీ స్పీకింగ్ కోర్సు
7. పంజాబీ స్పీకింగ్ కోర్సు
8. గుజరాతీ స్పీకింగ్ కోర్సు
9. అరబిక్ స్పీకింగ్ కోర్సు
10. ఉర్దూ స్పీకింగ్ కోర్సు
11. ఒరియా స్పీకింగ్ కోర్సు
12. సాన్స్క్రిట్ స్పీకింగ్ కోర్సు

(బొమ్మలో చూపిన ప్రకారం కాకుండా పాకెట్ సైజు పుస్తకాలే అని గమనించగలరు)

కోర్స్ అద్భుతంగా ఉంది!

అవును! ఈ ఇంగ్లీష్ కోర్స్ చాలా అద్భుతంగావుంది. ఎందుకంటే, బాగా చదివినవారికే కాక, కొద్దిగా చదువుకున్న వారికి కూడా అర్థమయ్యేరీతిలో చెప్పిన విధానం చాలా బాగుంది. -కె.సురేష్, హైదరాబాద్.

ఎక్కడా చూడలేదు

నేను డిగ్రీ వరకూ చదివాను. అయినా ఇంగ్లీష్ మాట్లాడలేక పోయేవాడిని. సులభంగా ఇంగ్లీష్ నేర్చుకోండి అని ప్రకటన చూసి కోర్స్ కొన్నాను. నిజానికి నేను ఇలాంటి కోర్స్ బుక్స్ ఎక్కడా చూడలేదు. - వై.చంద్రశేఖర్, విశాఖపట్నం.

సులభంగా వుంది

చాలా పుస్తకాలు చూశాను. ఇంగ్లీష్ నేర్పే విధానం ఆ పుస్తకాల్లో అర్థమయ్యేది కాదు నాకు. ఈ కోర్స్ కొని చదువుతుంటే, ఇంగ్లీష్ ఇంత సులభమా అనిపించేంతగా వుంది. చాలా సులభంగా ఇంగ్లీష్ నేర్చుకొన్నాను. - జె.శ్రీనివాసులు, తిరుపతి.

SINCE 1996

STUDENTS' ENGLISH INSTITUTE

New No. 203, Habibullah Road, T.Nagar, Chennai - 17.

3577

నాకు ప్రస్తుతం రూ.510/-లు విలువగలిగిన ఇంగ్లీష్ కోర్సు, 4 ఉచిత పుస్తకాలు మరియు 12 భాషల కోర్సులు ఇవన్నీ కలిపి కేవలం రూ.150/- లకే వి.పి.పి. ద్వారా పంపించండి. పోస్ట్‌మేన్‌కి పైకం చెల్లించి ప్యాకెట్‌ని తీసుకుంటానని హామీ ఇస్తున్నాను.

(మీ చిరునామా స్పష్టంగా అర్థమయ్యేలా ఇంగ్లీష్‌లో వ్రాయండి. లేనిచో కోర్సును పంపుటకు వీలుపడదు)

Name: ....

Address: ....

.... Pincode

టర్నింగ్ పాయింట్

వకుళాభరణం రామకృష్ణ

ప్రపంచాన్ని కుదించిన దిక్సూచి

ప్రాచీన యుగంలో, ప్రపంచంలోని దేశాల మధ్య రాకపోకలు అంతగా లేనందువల్ల, అవగాహన తక్కువ. ప్రాచీన ఈజిప్టు, గ్రీస్, రోమ్‌లలోని ప్రజలకు దూరప్రాచ్యంలోని చైనా, జపాన్‌ల గురించి చాలా కొద్దిగానే తెలుసు. ప్రాచీన చైనీయులకు ఐరోపా ఖండం గూర్చి కేవలం ఊహాజనిత అభిప్రాయాలుండేవి. దక్షిణ అమెరికాలోని ప్రసిద్ధిగాంచిన మాయా అజెటిన్, ఇన్కా నాగరికతల గూర్చి అసలు తెలీని పరిస్థితి. చైనా, భారతదేశాల మధ్య అతి ప్రాచీన కాలం నుండి సత్సంబంధాలుండేవి.

ఈ పరిస్థితిలో 15,16 శతాబ్దాల నుండి పెనుమార్పు వచ్చింది. దీనిక్కారణం సాంస్కృతిక పునరుజ్జీవనం కల్గించిన చైతన్యం ఇతర దేశాల, అక్కడి మానవ సమాజాల పట్ల, ఆయా దేశాల్లో లభ్యమయ్యే వైవిధ్య భరితమైన వస్తు సామాగ్రి పట్ల ఉత్సుకత పెరిగింది. ప్రజల్లో ఒక విధమైన చొరవ, సాహసం కానవచ్చింది. అయితే, మధ్య యుగాల్లో ఐరోపా, ఆసియా ఖండాల మధ్య లాభసాటి వ్యాపారం, తూర్పు రోమన్ సామ్రాజ్య రాజధాని కాన్‌స్టాంటి నోపుల్ మీదుగా భూ మార్గం ద్వారా జరిగేది. ఇది 1453లో ఆగిపోయింది. కారణం కాన్‌స్టాంటి నోపుల్ వట్టణాన్ని ఒటోమాన్ టర్కీలు ఆక్రమించుకున్నారు. వీరు ఇస్లాం మతస్తులు, ఐరోపావాసులు క్రైస్తవులు. అందువల్ల ఐరోపా వ్యాపారులను తమ రాజధాని గుండా ప్రయాణం చేయడాన్కి, వ్యాపార కార్యకలాపాలు సాగించడాన్కి ఒప్పుకోలేదు. దీంతో ప్రత్యామ్నాయ మార్గాల అన్వేషణ ఆరంభమైంది. ఇది సముద్ర మార్గాలపైనే సాధ్యమవుతుంది. చైనాలో పట్టు వస్త్రాలు, భారతదేశంలోని నేత వస్త్రాలు, వజ్రాలు, తూర్పుదేశాల్లో పుష్కలంగా లభమయ్యే సుగంధద్రవ్యాలు పాశ్చాత్యులను ఆకర్షించాయి.

దీనికి తోడు, 15వ శతాబ్దం నాటికి ఐరోపాఖండంలో భౌగోళిక శాస్త్ర పరిజ్ఞానం పెరిగింది. ఇది నూతన సముద్రమార్గాల అన్వేషణకు దారితీసింది. ఇటలీలోని ఫ్లోరెన్స్ నగరానికి చెందిన భౌగోళిక శాస్త్రవేత్త "సీక్రెట్ ఆఫ్ ది ఫైత్‌ఫుల్ క్రూసేడర్స్" అనే గ్రంథాన్ని, వెనిస్ నగర వాసి " ఎ మర్చంట్స్ హ్యాండ్ బుక్" రాశారు. అదే క్రమంలో అనే గ్రంథాలు తోడ్పడ్డాయి.

ఇదంతా ఒక ఎత్తుకాగా, భౌగోళిక పరిశోధన జరిగింది. ఇక్కడే చరిత్ర తీవ్ర మార్పుకు గురైంది. అదే, అయస్కాంత సూచితో నిర్మించిన దిక్సూచి. దీన్ని ప్రాథమికంగా, 13 శతాబ్దంలోనే కనుగొన్నా, 15వ శతాబ్దానికి ఇది పూర్తిగా అభివృద్ధి చెంది, వ్యాప్తిలోకి వచ్చింది. ఇది కనుగొనకముందు నావికులకు తామే దిశగా ప్రయాణిస్తున్నామో తెలిసేది కాదు. సముద్రంలోకి దూరంగా వెళ్ళినప్పుడు, దిక్కుతోచని స్థితిలో, అయోమయంలో పడేవారు నావికులు. కొంతవరకు నక్షత్రాల, సూర్య, చంద్రుల ఉనికి మీద ఆధారపడి తమ నౌకాయానాన్ని కొనసాగించేవారు. చీకటి అలుముకొన్న రాత్రిళ్ళలో, అకాశంలో కారుమబ్బులు కమ్ముకొచ్చినప్పుడు నావికుల పరిస్థితి ప్రమాదకరంగా పరిగణించేది. ఈ పరిస్థితిని దిక్సూచి మార్చివేసింది. ఇప్పుడు నావికులు నిర్భయంగా సముద్రంలో ఎంత దూరమైనా పోవచ్చు. దిక్సూచి సహాయంతో, ఏదిక్కులో పయనిస్తున్నారో, యెటువెడితే, ఏ దేశంలో చేరవచ్చునో తెలుసుకోగలిగారు.



దిక్సూచి కనుగొన్నాక భౌగోళిక అన్వేషణలు ఊపందుకున్నాయి. పోర్చుగల్, స్పెయిన్ దేశాల పాలకులు వీటిని ప్రోత్సాహించారు. కొలంబస్ అమెరికా ఖండాన్ని కనుగొనడం, వాస్కోడిగామా భారతదేశానికి సముద్రమార్గం కనిపెట్టడం, ఫెర్డినాండ్ మాజిలాన్ మొత్తం భూగోళాన్ని చుట్టిరావడం సాధ్యమైంది. మొత్తం ప్రపంచం మానవుల పరిచయంలోకి వచ్చి, విభిన్న ప్రాంతాలు పరస్పర సంబంధాలను ఏర్పర్చుకొన్నాయి. దిక్సూచి యావత్ ప్రపంచాన్ని కుదించి, మనిషి జ్ఞాన పరిధిలోకి తెచ్చింది. ❖



భూమి ధర ఎలా నిర్ణయిస్తారు ?

మాకు రెండెకరాల మెరక పొలముంది. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఎకరం తొంభై వేల రూపాయలు చేస్తుంది. సదరు మొత్తం పొలాన్నీ చదరపు గజం 140 రూపాయల వంతున ఖాళీ స్థలంగా రిజిష్టర్ చేయించాం. ప్రభుత్వ లెక్కల ప్రకారం మా పొలం మెరక పొలం కిందకు వస్తుందా లేక ఖాళీ స్థలంగా వస్తుందా ? మా పొలాన్ని ఖాళీ స్థలంగా మార్చి రిజిష్టర్ చేయించాం కదా. అయినా అందులో వ్యవసాయం చేస్తూనే ఉన్నాం. ఇలాంటి పరిస్థితులలో మా పొలాన్ని ఇళ్ల స్థలాల నిమిత్తం ప్రభుత్వం సేకరించితే... మాకు నష్టపరిహారాన్ని ఏ ధర ప్రకారం చెల్లిస్తారు? మేం రిజిష్టర్ చేయించిన ధర ప్రకారం చెల్లిస్తారా? లేదా ఎకరానికి తొంభైవేల వంతున చెల్లిస్తారా? ఒక వేళ ప్రభుత్వం మా పొలాన్ని ఖాళీ స్థలంగా గుర్తిస్తారా? అప్పుడు మేం పన్ను చెల్లించాల్సొస్తుందా? ఇంత వరకు మేం మా పొలానికెటువంటి పన్నూ చెల్లించడం లేదు. దయచేసి తగు సలహా ఇవ్వగలరు.

ఎన్ .వెంకట్రాజు, జహీరాబాద్

జి.ఎల్.నరసింహారావు
హైకోర్టు న్యాయవాది

ప్రోనోటు మీద జమరాయడమెలా ?

నేనొకరికి 25వేల రూపాయలు అప్పిచ్చాను. మూడు సంవత్సరాల గడువు మీద ప్రోనోటు రాసుకున్నాను. డబ్బులు తిరిగివ్వమని అతన్ని చాలా రోజులుగా అడుగుతున్నాను. ఇవ్వలేదు. గడువు సమీపిస్తున్నది డబ్బులు చెల్లించండని అడిగాను. ఇప్పుడు నాదగ్గర లేదు అన్నాడు. ఈ విషయంపై మా మధ్య కొంత వివాదమేర్పడింది. దావా వేస్తే చాలా కాలం పట్టొచ్చు. దావా వేసిన తరువాత అతన్ని డబ్బుల అడిగితే 'దావా వేశావు కదా కోర్టులోనే వసూలు చేసుకో' అంటాడు. కావున ప్రోనోటుకు చెల్లు రాసివ్వమని అడిగాం. అతను రాసిస్తానన్నాడు. నా మీద కోపంగా ఉన్నాడు. చెల్లు రాసివ్వమనిఆ ప్రోనోటును అతనికిస్తే దాన్ని చించివేస్తాడోమోనని భయపడ్డాను. ఇలాంటి సంఘటన మా ఊరిలో ఈ మధ్యనే జరిగింది. ప్రోనోటుకు వెనుకవైపుకు కాకుండా వేరే తెల్ల కాగితంలో ఫలానా ప్రోనోటు తాలూకు బాకీలో ఐదొందలు చెల్లించినట్టు రాసి, సంతకం పెట్టించుకున్నాను. భవిష్యత్తులో దావా వేయవలసొస్తే వేరే కాగితంలో రాసిన చిట్టి చెల్లుతుందో లేదో తెలుపగలరు.

హనుమారెడ్డి, నెల్లూరు

ప్రభుత్వం సాధారణంగా తన వద్దనున్న విలువ ప్రకారం ధర నిర్ణయిస్తుంది. గతంలో మీరు నడిపిన లావాదేవీలు అవునా, కాదా అన్న విషయాలు ప్రభుత్వం సరిచూస్తుంది. ఆ స్థలం రిజిస్ట్రేషన్ చేయించి ఉందా, లేదా అన్న సంగతిని పరిశీలిస్తుంది. స్పెషల్ ఆఫీసర్ నోటీస్ ఇచ్చేటప్పుడు మీరు స్పందించండి. మీ వద్దనున్న సమాచారం (విలువ) ప్రభుత్వానికి చూపించండి. వాటి ఆధారంగా మీ స్థలానికి తగిన విలువ నిర్ధారణ అవుతుంది. అది మీకు సమ్మతం కాకుంటే కోర్టును ఆశ్రయించాల్సి ఉంటుంది.

ఆ ప్రోనోటు బాపతు జమ చూపించాల్సి వస్తే దాని వెనక రాయిస్తే సరిపోతుంది. అతనికి ప్రోనోటు ఇస్తే దాన్ని చించివేస్తాడని మీరు భయపడుతున్నారు. ఈ విషయంపై మీరు ఆందోళన చెందకండి. ఆ ప్రోనోటును జిరాక్స్ తీయించండి. ఆ జిరాక్స్ వెనక రాయించుకోండి. లేదా ఈ ప్రోనోటు బాపతే జమ చేయిస్తున్నారని తెల్ల కాగితంపై రాయించండి. ఏ విధమైన సమస్యలూ రావు. ఒక వేళ అతనిపై మీరు దావా వేయాలనుకుంటే అందుకు పనికొస్తుంది.

కొత్తకారు... బిల్లు

ఇద్దరు ఖరీదైన పేషెంట్లు ఒక డాక్టర్‌గారి దగ్గరకు వచ్చారు. లోపల రోగులు ఉండటంతో బయట కూర్చున్న వాళ్లు కబుర్లలో పడ్డారు. ధనికులు కావటంతో మార్కెట్లోకి వచ్చిన కొత్తకార్ల గురించి ప్రస్తావన వచ్చింది.

"నిన్న మార్కెట్‌కు వచ్చిన ఒక లగ్జరీ కారును డాక్టర్‌గారు అప్పుడే బుక్ చేశారట " అన్నాడు మొదటి వ్యక్తి.

"అవును దానికే మనం ఈ రోజు డబ్బు చెల్లించబోతున్నాం" అన్నాడు రెండో వ్యక్తి.

\- సత్య

వచ్చిన బంధువులకు సరిపోతుందో లేదోనని ఎక్కువగా వండేస్తాం. వాళ్లు సరిగా తినకపోతే అది మిగిలిపోతుంది. ఇంతేకాదు ఒక్కోసారి మనం సాయంకాలం బయటికెళ్లి ఏదైనా తిన్నా, ఏ పార్టీకో వెళ్లినా... ఇంట్లో వండిన అన్నం మిగిలిపోయే అవకాశముంది.

ఇంటి సంగతులు

పి. జ్యోతి

రోజూ అన్నమేనా...

“చిన్నీ! అన్నం పారేశావేం నాన్నా! ప్రతిరోజూ ఇలా అయితే ఎలా? తిండితినక పోతే నీరసించి పోతావమ్మా. అన్నీ తింటేనే ఆరోగ్యంగా ఉంటావు. చురుగ్గా చదువుకుని అందరికన్నా ఫస్టు మార్కులు తెచ్చుకోగలుగుతావు. తెలిసిందా” అంది పావని ఆరో తరగతి చదువుతున్న తన కూతురితో.

“అబ్బా! మమ్మీ! రోజూ అన్నం తినాలంటే చాలా బోర్‌గా ఉంటుందే. బాక్సులోకి వేరే ఏదైనా చేసిపెట్టు” అంది చిన్నీ

“ఇంత త్వరగా ఏం చేసిపెట్టమంటావే. అన్నం, కూర వండి పెట్టడానికే తలమునకలై

పోతున్నాను. ఇక వేరే ఏం చేసేది నీకోసం. నా వల్లకాదు” అంది విసుక్కుంటూ పావని.

“పావనీ! ఎందుకమ్మా అంత బాధపడతావ్. లంచ్ టైంకల్లా దాని బాక్సులోని అన్నం కూరా ఎలా అయిపోతున్నాయో ఏంటో... అవి దాని నోటికి రుచిగా అనిపించుండవు. అన్నంతోపాటు ఏదో ఒక వెరైటీ చేసి పెట్టొచ్చు కదమ్మా” అంది పావని తల్లి పద్మావతమ్మ.

“అవునమ్మా! నిజమే ఇకనుంచి నువ్వు చెప్పినట్లే చేస్తాను. రోజూ అదిలా అన్నం పారేయడం నాకు చాలా బాధగానే ఉంటుంది” అంది పావని.

నాలుగు మెతుకుల కోసం అందరమూ ఏదోక కష్టం చేస్తూనే ఉంటాం. ఇలా కష్టపడి సంపాదించుకున్న అన్నాన్ని చాలామంది పారేస్తుంటారు. ఇది అప్పుడప్పుడూ అందరిళ్లలోనూ సంభవిస్తూనే ఉంటుంది. ఇంటికెవరైనా వచ్చారనుకోండి... ఇలాంటివి మరీ ఎక్కువ. ఎందుకంటే వచ్చిన బంధువులకు సరిపోతుందో లేదోనని ఎక్కువగా వండేస్తాం. వాళ్లు సరిగా తినకపోతే అది మిగిలిపోతుంది. ఇంతేకాదు ఒక్కోసారి మనం సాయంకాలం బయటికెళ్లి ఏదైనా తిన్నా, ఏ పార్టీకో వెళ్లినా... ఇంట్లో వండిన అన్నం మిగిలిపోయే అవకాశముంది.

కొన్ని సందర్భాల్లో రోజూ అన్నం తినాలన్నా విసుగ్గా అనిపించే అవకాశముంది. అలాంటప్పుడు ఆ అన్నాన్నే మనం విభిన్న రకాలుగా తయారుచేసుకోవచ్చు.

కొబ్బరి అన్నం

కొబ్బరిని తురుముకోవాలి. అన్నంలో కలపాలి. ఈ మిశ్రమాన్ని పోపు పెట్టి, మిర్చి, ఉప్పు, పసుపు దీనిలో కలపాలి. అప్పుడు కొబ్బరి అన్నం రెడీ అవుతుంది.

లెమన్ రైస్

అన్నానికి సరిపడా నిమ్మకాయలు తీసుకోవాలి. రసం తీసి ఉప్పు వేసి కలపాలి. నూనె కాచి మిర్చి,పోపు సామాను, పల్లీలు వేసి వేయించాలి. దీన్ని అన్నంతో కలపాలి. లెమన్ రైస్ రెడీ అవుతుంది.

అన్నం పోపు

బాణీలో నూనె వేసి కాచి, పచ్చిమిర్చి, కరివేపాకు, ఉల్లిపాయలు, పోపు సామాను వేయాలి. బాగా వేగాక పసుపు, ఉప్పు కలిపిన అన్నాన్ని దీనిలో వేయాలి. బాగా వేయించాలి. కాసేపు మగ్గనివ్వాలి.

పులిహోర

చింతపండు రసాన్ని అన్నానికి సరిపడా తీసుకోవాలి. బాగా గుజ్జులా మరిగించాలి. దీనిని అన్నానికి కలిపాలి. నూనె, పోపు సామాను, పల్లీలు, కరివేపాకు, ఇంగువ, పసుపు వేసి అన్నంలో కలపాలి.

ఫ్రైడ్ రైస్

బఠానీలు ఉడికించాలి. క్యారెట్స్, బీన్స్, ఆలు, ఉల్లి వీటిని చిన్న ముక్కలుగా చేయాలి. నూనెలో బాగా మగ్గనివ్వాలి. అల్లం, వెల్లుల్లి ముద్దగా చేసి పసుపు, ఉప్పు, అన్నం వేసి బాగా వేయించి మగ్గనివ్వాలి. వేడిగా తింటే రుచిగా ఉంటుంది.

దద్దోజనం

అన్నంలో గడ్డపెరుగు ఎక్కువగా వేసి కలపాలి. ఈ మిశ్రమానికి ఉప్పు, మిరియాల పొడి, పచ్చిమిర్చి ముక్కలు, కొత్తిమీర కలపాలి. పోపుపెట్టుకోవాలి.

చక్కెరపొంగలి

అన్నానికి పంచదార కలపాలి. ఈ మిశ్రమాన్ని గిన్నెలో తీసుకోవాలి. పొయ్యిమీద పెట్టి కలియబెట్టాలి. ముద్దగా అయిన తరువాత నెయ్యి వేసి, వేరుగా జీడిపప్పు, కిస్‌మిస్ వేసి వేయించాలి. యాలకుల పొడిని కలపాలి.

రోజూ అన్నమేనా బోర్... అనకుండా ఇలా రకరకాల వెరైటీలు చేసుకుంటే పిల్లలూ పెద్దలూ ఇష్టంగా తింటారు.

❖





అల్లికలు... జాగ్రత్తలు

సండే డెస్క్

మీరు ఎంబ్రాయిడరీ చేస్తున్నారా? ఎంబ్రాయిడరీ క్లాత్ రోజురోజుకూ మురికిగా తయారౌతోందా? ఒక్క సారి ఉతగ్గానే ఎంబ్రాయిడరీ రంగులు వెలిసిపోయాయా? ఎంతో శ్రమకోర్చి చేసిన జరీవర్క్ బంగారు, వెండి దారాల పనితనం నల్లగా మారి పోతోందా? అయితే ఈ జాగ్రత్తలు మీకోసమే... చదవండి మరి.

దిగులు పడుతున్నారెందుకు? ఎంబ్రాయిడరీ చేయాల్సిన బట్ట నలుపు రంగుకు మారుతోందనేనా? దిగులు పడకండి. మీ చేతుల తాలూకు మురికి బట్టకు అంటుతోందన్న మాట. ఇలా కాకుండా ఉండాలంటే ఎంబ్రాయిడరీ చేసేముందు చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోండి. ఎంబ్రాయిడరీ రింగ్స్ మధ్య బట్ట టైట్‌గా ఉండేలా చూసుకోండి. మీ రింగ్స్ టైట్‌కాకుండా మొరాయిస్తున్నాయా? బయటి రింగును రిబ్బన్ ముక్కతో చుట్టండి. ఎంబ్రాయిడరీ చేయడానికి ఎక్కువ సమయం పడుతోందా? మీరు కుట్టేందుకు తీసుకున్న దారం మరీ పొడవుగా ఉందేమో చూసుకోండి. ఇది పద్దెనిమిది అంగుళాలకు మించగూడదు. దారం మరీ పొడవుగా ఉంటే... చేతికి ఎక్కువ శ్రమ కలుగుతుంది. ఎక్కువ దారం రంధ్రం ద్వారా రావడం వలన ఆ రంధ్రం మరింత పెద్దదయ్యే ప్రమాదముంది. ఎంబ్రాయిడరీ ప్రారంభించే ముందు లేదా ముగించే ముందు దారాన్ని ముడేస్తున్నారా? వేయకండి. దీనివల్ల ఫినిషింగ్ బాగుండదు. దారాన్ని బట్టకు మరో వైపున అల్లిక కింద ఉండి పోయేలా ప్లాన్ చేసుకోండి. ఎంబ్రాయిడరీ బట్ట పదే పదే వదులవుతోందా. బట్ట మీద చేతులు బరువు ఉంచుతున్నారేమో గమనించండి. మీరు ప్రారంభించిన ఎంబ్రాయిడరీని వీలయినంత వేగంగా పూర్తి చేయండి. కొంత పని చేసి పక్కన పెట్టడం వలన చేసిన పని లూజ్ కావటం లేదా అసహ్యకరంగా తయారుకావడం ఖాయం.



ఎంబ్రాయిడరీ తాలూకా సామాగ్రిని అందుబాటులో ఉంచుకోండి. ప్రతి చిన్న వస్తువు కోసమూ పదేపదే లేవడం సరైన పద్ధతి కాదు. అందుకే ఎంబ్రాయిడరీ సామాగ్రి మొత్తం ఓ బాక్స్‌లో వేసి ఉంచుకోండి. కుట్టు పూర్తయ్యాక మిగిలే నూలు దారాలను ఓ అట్టముక్కకు చుట్టి పెట్టుకోండి. ఆ నూలు మీరు మరోసారి ఉపయోగించుకోవచ్చు. వృథా కాకుండా ఉంటుంది. ఎంబ్రాయిడరీ పూర్తయిన తరువాత రింగ్సును ఎక్కడో పడేయకుండా ఓ ప్లాస్టిక్ కవర్‌లో ఉంచండి. భద్రంగా దాచండి. ఫలితంగా ఆ రింగ్స్ నీట్‌గా ఉండటమే కాదు, విరిగి పోకుండానూ ఉంటాయి. అలాగే ఎంబ్రాయిడరీ వర్క్ రింగ్స్ మధ్యనే ఉన్నట్లయితే ఆ వర్కును మంచి బట్టతో కప్పి ఉంచండి. ఎంబ్రాయిడరీ చేసిన భాగాన్ని నేరుగా ఇస్త్రీ చేయడం మంచిది కాదు. ఎండలో ఎంబ్రాయిడరీ క్లాత్‌ను ఆరేయడం వలన రంగులు వెలసిపోతాయి. జరీవర్క్, వెండి, బంగారు దారాల పనితనాన్ని ఫర్‌ఫ్యూమ్స్‌కు వీలయినతం దూరంగా ఉంచండి. లేనట్లయితే ఆ దారాలు నలుపు రంగులోకి మారతాయి. ఎంబ్రాయిడరీ వర్క్ రెగ్యులర్‌గా చేస్తున్నట్లయితే, మీలో ఆ పనితనం నేర్పరితనంగా మారుతుంది. మీరు ఎంబ్రాయిడరీలో అద్భుతాలు సృష్టించగలుగుతారు. ❖



సీరియల్

మూలం : అనుపమా నిరంజన

అనుసరణ : వి. నాగరత్న

(25వ భాగం)

గతవారం కథలో...

మహారాణి, పరివారం వేసిన నిందలతో మరింత కుంగిపోయింది మాధవి. దానికి తోడు పిచ్చి పట్టిందనే ప్రచారం. రాజుకి కొత్తగా దొరికిన రాణి మహిమ కూడా మాధవిని సూటిపోటి మాటలతో మరింత బాధకు గురిచేసింది. ఇలా ఎవడో మునికుమారుడి గురుదక్షిణకోసం సంవత్సరానికొక రాజు వద్ద వింత వేశ్యగా గడిపేకంటే ఏ నూతిలోనన్నా చావరాదని కూడా ఈసడించింది. అన్నంతపనీ చేసింది కానీ రాజభటులు రక్షించారు. కడుపుతో ఉన్న ఈ పిచ్చిదాన్ని ఎలా వదిలించుకోవాలా అని ఉశీనరుడు ఆలోచిస్తున్నాడు.

మాధవి

ఎవరితోనూ నిమిత్తంలేని కాలం అలా సాగిపోయింది. మార్గశిరమాసపు పౌర్ణమిరోజున మాధవికి మూడోకొడుకు పుట్టాడు. ఆమెపై వెగటు పుట్టిన ఉశీనరుడు ఆమెవల్ల తనకో మగనలుసు పుట్టినందుకు ఏమీ సంతోషించలేదు. రాజభవనంలో ఉత్సవవేడుకలు కానీ, పరివారానికి కానుకలు ఇవ్వడంకానీ జరపలేదు. అయితే లాంఛనప్రాయంగా వచ్చిన పురోహితులు పసివాడి చేయిచూసి విస్తుపోయారు.

రాజుతో "ఈ బాలుడు సామాన్యుడు కాదు. 'శిబి' అని పేరుపెట్టండి. భవిష్యత్తులో మహా చక్రవర్తి కావడమే కాదు ఇంద్రుణ్ణి, కర్ణుణ్ణి మించిన దానవీరశూరుడౌతాడు" అన్నారు.

ఉశీనరుడు ఉదాసీనంగా విన్నాడు. అతనిముఖంలో ఏ భావమూ కనిపించలేదు.

పుట్టిన పసికూనను మాధవికి అప్పగించలేదు. వృద్ధదాసి బాబుకు సపర్యలు చేస్తోంది. మాధవి పసికందుకు పాలు కూడా ఇవ్వడానికి వీల్లేదని ఉశీనరుడు ఆజ్ఞాపించాడు. సముద్రమంత బాధను పిడికెడు గుండెలో అదిమిపెట్టింది మాధవి. బిడ్డను ఆర్తిగా హృదయానికి హత్తుకోవడం ఎప్పుడో కానీ సాధ్యపడటంలేదు. అదీ వృద్ధదాసి పెద్దమనసు చేసుకుని ఎవరి కంటా పడకుండా చాటుగా కాసేపు ఇచ్చినపుడే అలా కుదురుతుంది.

బిడ్డ పుట్టిన మరుక్షణం కబురుచేయగా నెలరోజులు దాటాక వచ్చాడు గాలవుడు. మాధవిలాగే అతను కూడా జబ్బుమనిషిలా వున్నాడు.

ఉశీనరుడు కారణం అడక్కుండానే "రాజా, ఈ గురుదక్షిణ నాకో అగ్నిపరీక్షలా తయారైంది. పోయిన సంవత్సరం ఇక్కడ బయల్దేరింది మొదలు ఎన్నో రాజ్యాలు తిరిగాను. కానీ అటువంటి గుర్రాలు మాత్రం దొరికే సూచనల్లేవు" అంటూ చెప్పుకొచ్చాడు గాలవుడు.

"తక్కినవాటికి బదులుగా మరో జాతి గుర్రాలివ్వరాదా? వాటికంటే శ్రేష్ఠమైనవి ఇంకెన్నో వున్నాయి. పోనీ ఇంకో వంద అదనంగా ఇస్తే సరి" అన్నాడు రాజు.

"లాభంలేదు రాజా, అలా చెప్తే గురువుగారు మండిపడే అవకాశం వుంది. అసలే గురువర్యులు విశ్వామిత్రుల వారికి కోపం ఎక్కువ"

"సరే, మీ ఇష్టం... ఇందులో నేను చేయగలిగిందేమీలేదు. ఇక మాధవిని తీసుకువెళ్ళండి"

"అలాగే రాజా, ఆమెని పిలిపించండి" అని గాలవుడు

"నల్లరంగు చెవి ఉన్న తెల్లటి గుర్రాలు ఎనిమిది వందలు నాకు గురుదక్షిణగా కావాలి" అన్న గురువు గారి కోరికను ఆ శిష్యుడెలా తీర్చాడో ఈ సీరియల్‌లో చదువుతున్నారు.

అనగానే "మాధవి ఆరోగ్యం అంత బాగాలేదు, మనమే లోనికి వెళ్దాం" అన్నాడు.

అప్పటివరకూ గుర్రాలెటూ దొరికే వీల్లేదని తెలిసింది కనుక 'ఇక మాధవిని ఇక్కడే వుంచుకోమంటాడేమో'ననే శంకతో ఆందోళనపడ్డాడు. కానీ ఆమెని తీసికెళ్ళేందుకు సమాయత్తం కాగానే తేలిగ్గా ఊపిరి పీల్చుకుని "ఇంతకీ ఏం చేయబోతున్నారు మరి?" అన్నాడు ఉశీనరుడు.

"మిగిలిన గుర్రాలకు బదులుగా మాధవినే విశ్వామిత్రులవారికి ఇవ్వాలనుకుంటున్నాను, ఎంత ఆలోచించినా అంతకంటే మరో మార్గం కనిపించలేదు"

'ముక్కు మూసుకుని తపస్సు చేసుకునే ముసలాయనకి ఇంత అందగత్తెనిస్తాడా?' అనుకుని ఆశ్చర్యపోయాడు ఉశీనరుడు. అంతలోనే 'అసలే మతి భ్రమించింది. ఈ పిచ్చిది ఆయన గడ్డం పట్టుకు లాగినా లాగచ్చు' అనే ఆలోచన వచ్చేసరికి పెదాలపై హాసరేఖ మెరిసింది.

అదేం గమనించని గాలవుడు "రాజా, మాధవిద్వారా రెండొందల గుర్రాలిచ్చినందుకు సంతోషం. వాటిని మా గురువుగారి ఆశ్రమానికి పంపించండి. అలాగే ఇంకో చిన్న సాయం చేసిపెట్టండి.. కాశీరాజు, అయోధ్యరాజులిస్తామన్న గుర్రాలను కూడా తిన్నగా ఆశ్రమానికే పంపేవిధంగా దూతలతో కబురుచేయండి. మీరు కలకాలం సుఖసంతోషాలలో ఓలలాడాలని ఆశీర్వదిస్తున్నాను. మాధవివల్ల కలిగిన కొడుకు మీకెంతో కీర్తి తెస్తాడు, నా మాట ఊరికేపోదు" అన్నాడు.

ఆ మాటకు సంతోషించిన ఉశీనరుడు తక్షణం దూతలను రెండు రాజ్యాలకూ పంపాడు.

గాలవుడు వచ్చిన సంగతి అంతఃపురంలోనూ తెలిసింది.

మాధవి ఇవాళో, రేపో వెళ్ళిపోతుందని తెలిసిన వృద్ధదాసికి కడుపు తరుక్కుపోయింది. తల్లీబిడ్డలను ఇంత నిర్దాక్షిణ్యంగా విడదీయడమేమిటని ఆగ్రహించినా దాన్ని బయటకు వ్యక్తపరిచే తెగువలేక సణుక్కుంది.

"నిన్నింత క్షోభపెట్టినవాళ్ళు ఎవరైనా సరే ఇంతకింతా అనుభవిస్తారమ్మా" అని మూడోకంటికి తెలీకుండా ఓదార్చింది మాధవిని.

"ఇక రేపట్నుండీ చూద్దామన్నా కొడుకుని చూడలేవుగా" అంటూ ఒళ్ళో పడుకోబెట్టింది.

మాధవి దాసీ మాతృహృదయానికి, సానుభూతికి, ఔన్నత్యానికి కళ్ళతోనే కృతజ్ఞతలు చెప్పి "కానీ, అవ్వా, ఇందుగ్గాను నిన్ను శిక్షించరు కదా?!" అని భయపడింది.

"ఏమీ అనర్లేమ్మా, అంతగా అంటే ఇవాళే చివర్రోజుకదాని ఇచ్చానని చెప్తాను"

మాధవి ఇంకేం మాట్లాడలేదు. మళ్ళీ జన్మలో చూస్తానో లేదో అనుకునేసరికి కన్నీరు కట్టలు తెంచుకుంది. బాబును గాఢంగా హత్తుకుని ఒళ్ళంతా ముద్దులతో ముంచెత్తింది. 'ఇంత శాపగ్రస్త అయిన తల్లికి ఎందుకు పుట్టున్నార్రా మీరు?! మీరు తల్లిప్రేమకు నోచుకోరు. నాకేమో పుత్రశోకం... దీనికి అంతూదరీ లేదా? ఇంకెన్నిసార్లిలా జరుగుతుంది? కాన్పు సమయంలో చనిపోయినా బాగుండేది? నాకు చావు కూడా రాదు, ఇంకెన్ని కష్టాలు పడాల్సివుందో" అంటూ శోకిస్తోంటే దాసీ కూడా కళ్ళొత్తుకుంది.



★ ★ ★ ★ ★

భటులు తెచ్చిన పండ్లరసం తాగి ఇద్దరూ అంతఃపురంవైపు దారితీశారు.

వాళ్ళు అడుగుపెట్టేసరికి మాధవి కొడుకు బుగ్గలను సున్నితంగా చిదుముతూ "నిన్ను మళ్ళీ చూడగలనా నాన్నా?" అని పూడుకుపోయిన గొంతుతో అడుగుతోంది.

మాధవిపట్ల ఎంతమాత్రం సానుభూతి లేనప్పటికీ ఆ క్షణంలో 'అయ్యో' అనుకోకుండా వుండలేకపోయాడు ఉశీనరుడు.

అద్భుతమైన తెలుగు తనంతో అలరారిన తెలంగాణా గ్రామసీమల కుటుంబ కథా నేపథ్యంతో మరో సీరియల్ ప్రారంభం త్వరలో...

పరలోకమే తప్ప ఇహలోకం గురించి పట్టని గాలవుడు నిమ్మకు నీరెత్తినట్లు వుండిపోయాడు.

రెండు నిమిషాలాగి "మాధవీ, ఇటు చూడు, గాలవులవారొచ్చారు... నిన్ననే చెప్పి పంపానుగా, ఇవాళ నీ ప్రయాణం... సిద్ధంగా వున్నావా?!" అన్నాడు ఉశీనరుడు శాంతగంభీరంగా.

కళ్ళెత్తి చూడాలనిపించలేదు. తలెత్తకుండానే శోకతప్త హృదయంతో అవునన్నట్లు తల పంకించింది మాధవి.

ఆఖరిసారి కొడుకుని ముద్దుపెట్టుకుని ఇవ్వలేక దాసీకిచ్చి కొద్దిగా దూరంగా వచ్చి నిలబడింది. ఎంత బలహీనంగా వున్నప్పటికీ, ఆభరణాలేం లేకుండా నిరాడంబరంగా వున్నప్పటికీ మాధవిలో అందం తగ్గలేదనుకున్నాడు రాజు.

'ముగ్గురు సంతానమున్న తల్లిలా అస్సల్లేదు. నాజూకైన కన్నెపిల్లలా వుంది.. మరి గురువుగారు సంతోషిస్తారో లేక కోపగించుకుంటారో' అనుకున్నాడు గాలవుడు.

మునుపు ప్రయాణం అనగానే రాజదుస్తులు తీసేసి నారవస్త్రాలు ధరించేది. కానీ ఈసారి ఆ సంగతి కూడా మర్చిపోయి ఆ బట్టల్లోనే వుండిపోయింది. అయితే ఎప్పట్నుండో నగలేమీ వేసుకోవడంలేదు కనుక ఇప్పుడూ అవేంలేవు.

"రథం సిద్ధంగా వుంది, మాధవీ" అన్నాడు రాజు.

"అక్కర్లేదు, నేను నడుస్తాను" అని కూడా అనలేకపోయింది మాధవి. పంతానికి పోయి నడుద్దామన్నా ఆమె శరీరం సహకరించే స్థితిలో లేదు.

వృద్ధదాసీని, ఆమె చేతిలో వున్న పసిబిడ్డని ఆర్తిగా చూసి కళ్ళు తుడుచుకుంటూ గాలవుణ్ణి అనుసరించింది. దాసీ కూడా చెంగుతో కళ్ళు తుడుచుకుంది. మాధవి ఇన్నాళ్ళూ వాడిన దుస్తులు, వస్తూ తెచ్చుకున్న నారవస్త్రాలు వున్న మూట తెచ్చి రథంలో పెట్టింది మరో దాసి. తక్కిన పరివారమంతా ఏ భావమూ వ్యక్తపరచక కళ్ళప్పగించి చూశారు. మహారాణి, మహిమ ఆ ఛాయలక్కూడా రాలేదు.

మాధవి మనసు బిడ్డనొదిలి రానంటున్నా శరీరం కదిలివెళ్ళింది. విశాలంగా వున్న రథంలో ఓ మూలకి ఒదిగి కూర్చుంది. మరో మూల గాలవుడు కూర్చున్నాడు. ముందూవెనుకా గుర్రాలు, మధ్యలో రథం శరవేగంతో దూసుకువెళ్తున్నాయి.

... ఇంకా ఉంది

అడిగిన గురుదక్షిణకు ఇంకా రెండొందల గుర్రాలు తగ్గాయి కదా...దానికి విశ్వామిత్రుడేమన్నాడు?
ఆ గుర్రాలకు బదులుగా సంవత్సరం పాటు మాధవిని ధారవోస్తానని అంటే ఆ మునీశ్వరుడు ఒప్పుకున్నాడా?
విశ్వామిత్రుడి ఆశ్రమంలో మాధవికి లభించిన స్థానం ఏవిటి?
వచ్చే సంచికలో....

క్యాంపస్ ఛాట్

ఆలోచించాల్సిన విషయమే!

అది అక్టోబర్ నెల... అప్పడప్పడే జూనియర్స్ అందరూ కాలేజీలోకి వస్తున్నారు. జూనియర్స్ రావడం మాట అలా ఉంచండి. సీనియర్స్ చేసే గొడవ చెప్పనక్కర్లేదు. కాలేజీలో హడావిడి అంతా వారిదే. "ఏ కాస్త బ్రేక్ దొరుకుతుందా... ఎప్పడెప్పడు జూనియర్స్‌ను ర్యాగింగ్ చేద్దామా" అని ఎదురుచూస్తూ ఉంటారు. ప్రతి క్షణమూ ర్యాగ్ చేసే ఆలోచనతోనే ఉంటారు. ప్రతి ఒక్కరి ఆలోచనలూ 'జూనియర్స్‌ను టీజ్ చేయడమెలా' అనే వైపుగానే సాగుతాయి. ఒక రోజు... క్లాసు అయిపోయిన వెంటనే వచ్చే ఖాళీ సమయంలో మేమంతా జూనియర్స్ దగ్గరికెళ్లాం. మా గ్యాంగ్‌లోని ఒకమ్మాయి ఓ జూని యర్‌ను పిలిచింది. లెక్చరర్ల గురించి, కాలేజీ విశేషాల గురించి ఆ అమ్మాయిని అడిగింది. ప్రతి ప్రశ్నకూ ఆ అమ్మాయి వివరంగా సమాధానం చెబుతోంది. మా ఫ్రెండ్ మధ్యలో అడ్డుతగిలి "నీ పుట్టిన రోజు ఎప్పడు" అని ఆ అమ్మాయినడిగింది? ఆ అమ్మాయి మౌనం వహించింది. మా ఫ్రెండ్ మళ్లీ అడిగింది. ఆ అమ్మాయెందుకో చెప్పటానికి ఏ మాత్రమూ ఇష్టపడలేదు. మాలో ఆసక్తి పెరిగింది. అందరమూ ఆమె వైపే కుతూహాలంగా చూస్తున్నాం. ఇక తప్పదన్నట్టుగా "ఈ మధ్య కాలంలో నేను బర్త్‌డే చేసుకోవట్లేదు" అని చెప్పింది. అంతటితో మేం ఆ అమ్మాయిని వదల్లేదు. రెట్టించి అడిగాం. 'చెప్పనిదే వదిలేలా లేరు' అనుకుందేమో తన బర్త్‌డే డిసెంబర్ 1వ తేదీ అని మెల్లగా చెప్పింది. ఇంతలో అక్కడున్న మా ఫ్రెండ్స్ నవ్వేశారు. ఎందుకంటే ఆ రోజు "వరల్డ్ ఎయిడ్స్ డే". ఈ విషయాన్ని మిగతా వారందరికీ చెప్పాం. అందరూ నవ్వారు. ఇది నవ్వవలసిన విషయమేం కాదు. అందరం ఆలోచించాల్సిన విషయమే కదా! "పోనీలేండి నిశ్శబ్దాన్ని ఛేదించడానికే ఆ రోజు కేర్‌మన్నాను సరేనా" అందా అమ్మాయి.

జె. శ్రావణీ
ఆడమ్స్
ఇంజనీరింగ్ కాలేజ్,
పాల్వంచ

సరదాగా గడపడం

ఎవ్పడూ "చదువేనా?" అనిపిస్తుంది. మధ్య మధ్యలో ఏవైనా సరదాగా ఆటలు ఆడుకోవాలనిపిస్తుంది. ఏకాగ్రతగా చదవాలంటే ఈ ఆటలు ఎంతగానో ఉపయోగపడతాయనిపిస్తుంది. అందుకే కాలేజీలో ఎప్పడైనా లీజర్ దొరికితే మాకు నచ్చిన గేమ్స్ ఆడుకుంటాం. ఆ తర్వాత మళ్లీ మాకందరికీ నూతన ఉత్సాహం వచ్చినట్టుగా ఉంటుంది. చదువు మీద ఎక్కువ ఏకాగ్రతను చూపించగలుగుతాం.

మొన్నటి వరకూ సెమిస్టర్ పరీక్షల కోసం విపరీతంగా ఆందోళన చెందాం. ఎప్పడూ టెన్షన్... టెన్షన్. ఇప్పడు పరీక్షలయిపోయాయి. సెలవులిచ్చారు. అందుకే స్నేహితులందరినీ కలిసి ఒక్కోరోజు సరదాగా గడుపుతున్నాం. ఆటలు, పాటలు, డాన్స్‌లు, పిక్‌నిక్‌లు, టూర్స్ ఇలా ఎంజాయ్ చేస్తున్నాం. ఇన్ని రోజులుగా పడిన శ్రమంతా పూర్తిగా మరిచిపోయాం. కాలేజీలెప్పడు తెరుస్తారా అని ఎదురుచూస్తున్నాం.

డి. శ్రీవాణీ, ఇంజనీరింగ్ విద్యార్థిని,
కోరేపల్లి

❖

"ది బ్యాలెన్స్ ఆఫ్ ది స్పేస్ అండ్ టైమ్ ఈజ్ ఆర్ట్ ఆఫ్ సినిమా" అని కళావిమర్శకులంటుంటే ఈ ఆంగ్ల చిత్రరాజములేంటి స్థల,కాలాలను కలగాపులగం-పులగాకలగం, కంగాళీకంగాళీ చేసేస్తున్నాయి?

ఉదయ్

హాలీవుడ్ సినిమాలెందుకిలా..!

సినిమా అనేది అత్యంత సామాన్యులకు కూడా అందుబాటులోకి వచ్చిన వినోదసాధనం. రోజువారి కూలీ డబ్బులకు అందేంత చవకగా కూడా సినిమా అనేది ఉంది. టిక్కెట్టు కొన్న వినియోగదారుడు చీకటిలో, కొనుకున్న వస్తువు వెండితెర మీది మిరుమిట్ల వెలుగుల్లో ఉంటుంది ఆ సినిమా వెయ్యిమెగావాట్ల ప్రభావాన్ని వేస్తుంది. అంతటి శక్తివంతమైన సినిమాలు టాలీవుడ్, బాలీవుడ్, హాలీవుడ్ సినిమాలుగా మన ఆంధ్రదేశ ప్రేక్షక మహాశయుల మెదళ్లను ఏం చేయనున్నాయో విశ్లేషించుకోవాల్సి పనికూడా మనదేమరి!

వారం క్రితం ప్రపంచమంతా 3, 500 పట్టణాల్లో ఏడువేల ఐదువందల సినిమాహాళ్లలో "కింగ్‌కాంగ్" అనే ఆంగ్ల చలనచిత్రం మహార్భాటంగా విడుదలైంది. ఒకప్పుడు 40కోట్ల రూపాయల ఖర్చుతో అయ్యే ఇలాంటి సినిమా నేడు ఆ చిత్రనిర్మాత పీటర్ జాక్సన్ 930 కోట్ల రూపాయలతో నిర్మించారు. ఈ విరాట్‌సినిమా అంతకు కొద్ది రోజుల క్రితం విడుదలైన "హ్యారీ పోటర్"కి గట్టిపోటీ ఇవ్వగలదని ఆ చిత్ర ప్రముఖులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. మొత్తంమీద ఒకవైపు హ్యారీ పోటర్, మరోవైపు కింగ్‌కాంగ్ వెండితెర మీద వెలుగొందుతున్నాయి.

రౌలింగ్ అనే రచయిత్రి సృష్టి ఈ పరమాద్భుతాల అనాథబాలుడి కథ హ్యారీ పోటర్. తల్లిదండ్రులను కోల్పోయి మేనమామ ఇంట్లో అనేక బాధలుపడుతున్న హ్యారీ ఒక గబ్బిలంద్వారా హాగ్వార్ట్ స్కూల్ ఆఫ్ మ్యాజిక్‌లో చేరమని ఉత్తరమందుకుంటాడు. హారీ, అతని స్నేహితురాలు హెర్మోయిన్, స్నేహితుడు క్విడిచ్‌లతో కలసి లార్డ్ వోల్డమార్ట్ అనే దుర్మార్గుడిని ఎదుర్కొంటూ సాహసాలు చేయడం ఈ మొత్తం సిరీస్‌ల్లోని అంతరకథ. ఆ భాగాల వారీగానే సినీమాయాకరించినవి విడుదలై ఆ రచయిత్రిని, ఆ సినీ నిర్మాతల్ని మరింత కుబేర్లను చేస్తోంది.

కింగ్‌కాంగ్ సినిమాలో ఓ ఇరవై ముప్పై అంతస్తుల ఎత్తుండే మానవీయ గుణసంపన్నమైన మహాచింపాంజీ కథానాయికిని పైశాచిక డైనోసార్‌ల నుంచి రక్షించడానికి వీరలెవల్లో ఫైటింగ్ చేస్తుంది. సినిమాగా చూస్తూ ఎంతో అద్భుతోద్వేగాలకు గురవుతాం. అవి గ్రాఫిక్సేనని గమనిస్తే...?! ఈ కింగ్ కాంగ్ సినిమాలో రెండువేలకు పైగా కంప్యూటర్ యానిమేటెడ్ సన్నివేశాలు న్నాయని చెప్పు కున్నారు.



గతంలో ఇలాంటి గ్రాఫిక్‌మాయా మహిమాన్వితాలతో అనేక సినిమాలు వచ్చాయి. అచ్చతెలుగులో అర్థమయ్యేలా చెప్పాలంటే మన విఠలాచార్యకు "వెయ్యిపెట్టుల విఠలాచార్యం" అంటే సరిపోతుంది. ఇద్దరు పోలీసాఫీసర్ల సాహసాల "మెన్ ఇన్ బ్లాక్", కంప్యూటర్ ప్రోగ్రామ్‌గాడు, ప్రోగ్రామ్‌గత్తెల ప్రేమాయణంతో సహా వీరముష్టి ఫైటింగ్‌ల "మాట్రిక్స్", లక్ష మెగావాట్ల కరెంట్‌తో రీచార్జిబుల్ "మైటీమేన్", లక్షల సంవత్సరాల క్రితంనాటి డైనోసార్‌ల పునరుత్తానమయిన 'జురాసిక్ పార్క్' సిరీస్‌లు, వేల సంవత్సరాలనాటి పిరమిడ్ "మమ్మీ" సిరీస్ సినిమాలు ఇలా ఏకధాటిగా విరుచుకుపడుతున్నాయి.

ఎందుకని హాలీవుడ్ సినిమాల స్క్రిప్టు రచనలిలాంటి మార్పు తీసుకున్నాయి? "ది బ్యాలెన్స్ ఆఫ్ ది స్పేస్ అండ్ టైమ్ ఈజ్ ఆర్ట్ ఆఫ్ సినిమా" అని కళావిమర్శకులంటుంటే ఈ ఆంగ్ల చిత్రరాజములేంటి స్థల,కాలాలను కలగాపులగం-పులగాకలగం, కంగాళీకంగాళీ చేసేస్తున్నాయి? హాలీవుడ్, దాని జన్మస్థానమైన అమెరికా అంటే మాటలా...మజాకానా మరి! ప్రపంచమంతా తాను చెప్పినట్లే నడవాలన్నది అమెరికాప్రభువుల ఆజ్ఞ కదా! దానికనుగుణంగా తప్ప వేరువిధంబున ఆలోచన ఎవ్వరూ చేయరాదు కదా! మరంచేత... సినిమా మీడియాద్వారా తనకనుకూలంగానో లేదా తనను వ్యతిరేకించాలనే స్పృహ రాకుండానన్నా ఉండాలని వారి పథకం. ఆ పథకరచనకు అనుకూలంగానే హాలీవుడ్ స్క్రిప్టులు తయారవుతున్నాయనాలి. గతంలో "టెర్మినేటర్" సినిమా విడుదల సందర్భంగా ఆ సినిమా హీరో కండరకండడు ష్వార్జ్‌నెగ్గర్ ఏం మాట్లాడాడో గమనిస్తే కొద్దిగా అర్థమవుతుంది. ఇరాక్ నేలమీద ఆక్రమించుకుని కూర్చున్న అమెరికా సేనల ముందు తన సినిమా గురించి మాట్లాడుతూ, "నేనేదో నటుణ్ని మాత్రమే...అసలు టెర్మినేటర్లు మీరేనహో" అన్నాడు. ఈ అక్షరడాలర్ల మాట రాజకీయాలకూ-సినిమాకు ఉన్న దగ్గర బంధుత్వం తెలియజేస్తుంది.

అర్థపర్థంగానీ కథాంశాలతో సినిమాలకాలం కాలంచెల్లింది. యుద్ధబీభత్సకాండ కథాంశాలతో అన్నిరకాల తాళింపులేసి సినిమా తీసి వదిలితే అటు రాజకీయప్రయోజనమూ, ఇటు బాక్సాఫీసు గలగలలు! ఈ మార్పులకు తోడు అమలులోకి వచ్చేసిన గ్లోబలైజేషన్‌తో ప్రపంచ మారుమూల దేశాల స్థానిక భాషల్లోకి డబ్బింగయి శరవేగంతో తెరాటలు ఆడుతున్నాయి. అమెరికా శక్తే ఈ ప్రపంచాన్ని కాపాడుతుంది అని అనేకవిధాలుగా ఈ హాలీవుడ్ స్క్రిప్టులు తంటాలు పడుతున్నాయి. లేకపోతే "ఎలైన్"లనే విచిత్ర వింతవింత గ్రహాంతరజీవాల బారినపడిపోతామని, మాట్రిక్స్ సినిమాలోలాగా స్ప్రింగ్ దెయ్యాలకు బలైపోతామని, క్లోన్ విలన్‌ల విలయానికి ఏమౌతామో తెలియదని భయపెడుతున్నాయి.

భారతీయ ఫ్యూడల్ పురాణ సాహిత్యంలో అతల, వితల, సుతల, స్వర్గ, నరక, కైలాస, భూలోక, పాతాళలోకాల్లో ఈ ఇంగ్లీషు సినిమాల్లో చూపించేవి ఏ లోకాలో తెలియదు. మమ్మీల, పిరమిడ్ల ఈజిప్టు ఫ్యూడల్ కథాకాలంలోకి ఈ21వ శతాబ్దపు హీరోహీరోయిన్‌లు, వారి బావమరిది, కొడుకు పాత్రలు కలసిపోయి కథలో భాగమైపోతాయి. అందుకే అత్యంత కృత్రిమ ప్రపంచపు ధగధగలు దేదీప్యమానంగా డిజిటలైజ్ అయి వింతవిచిత్ర భావాలకు ప్రేక్షకుల్ని గురిచేస్తున్నాయి.

ఛిద్రమైపోయిన కుటుంబవ్యవస్థతో అమెరికా భవిష్యత్ కాలం ఎలా ఉంటుందోనని ఆందోళనతో మళ్లీ అదే హాలీవుడ్ మంచి కుటుంబ, పెద్దకుటుంబ భావనలు పెంపొందింపజేసే సినిమాలు కూడ ఇప్పుడిప్పుడే మొదలవుతున్నాయి. "ఫిలడెల్ఫియా" లాంటి ఉమ్మడికుటుంబ కథాచిత్రాలు, "టైటానిక్" లాంటి మహాచిత్రరాజంలో కమిటెడ్ లవ్ కథాంశాల సినిమాలు కూడా చోటుచేసుకుంటున్నాయి. ❖

చిన్నారి చిత్రకారులు

ఎం. అశోక్‌చక్రవర్తి,
10వ తరగతి,
చిలువూరు.

సిహెచ్. సాయికృష్ణ, 4వ తరగతి,
శ్రీ వాసవి బాలవిహార్ కాన్వెంట్,
పార్వతీపురం.

ఎం.అభిషేక్, 4వ తరగతి,
శ్రీ సరస్వతీ విద్యాలయం,
కంచరాం.

బొమ్మలాంటి బొమ్మ



హేయ్ చిన్నారులూ... పైన బొమ్మలో కనిపిస్తున్నాడే ఆ నేస్తం పేరు రాము. అతనికి రెండు కాళ్లు, చేతులు పనిచేయవన్నమాట. అయితేనేం పట్టుదల వుంటే సాధించలేనిది లేదుకదా. అతను కంప్యూటర్ సాయంతో చదువుతాడు. ఆడతాడు. ఓసారి బొమ్మకూడా వేశాడు. మరి రాము వేసిన బొమ్మలాంటి బొమ్మ పై నాలుగింటిలో వుంది. అదేదో చెప్పకోండి చూద్దాం. [illegible]

చుక్కలు కలపండి



రంగులేసేద్దాం

ఎన్ని వున్నాయో చెప్పగలరా!



నేస్తాలూ... పైన మీకు ఏం కనిపిస్తోంది? ఆ... ఆంగ్ల అక్షరం జె. మరి అవి ఎన్ని వున్నాయి? బో...లె...డ...న్ని... వున్నాయికదూ. కానీ మీరు అవి ఎన్నో చెప్పగలరా! ఏంటి అలా చూస్తున్నారు ఆశ్చర్యంగా. నిజంగానే అడుగుతున్నామర్రా! మొత్తం 'జె'లు ఎన్నో చెప్పండి చూద్దాం. పోనీ మీకు ఒక సులభమైన పద్ధతి చెప్పమంటారా? ప్రతి అక్షరం దగ్గర అంకెలు వేసుకుంటూ వెళ్లండి. ఎన్ని 'జె'లు వున్నాయో ఇట్టే తెలిసిపోతుంది. మరి ఆలస్యమెందుకంట. మొదలెట్టండి.

సమాధానం: మొత్తం ముప్పై మూడు 'జె'లు వున్నాయి.

బాలనేస్తాలు

11.12.05 సరైన జవాబు రాసినవారు

రామావత్ తిర్మల్ నాయక్ (10), ఎపిటిడబ్ల్యుఆర్ఎస్, మన్ననూర్. జి.వివేకవర్ధన్ (6), ఎన్‌కెవిహైస్కూల్, రాజమండ్రి, తూ.గో. జి.మహేందర్ (9), రఘునాథపల్లి, వరంగల్. ఎస్.ప్రవల్లిక (6), ఎస్.ప్రణయతేజ (6), బ్రైట్ ఏంజల్స్ పబ్లిక్ స్కూల్, షేర్‌మహ్మద్‌పేట, కృష్ణా. కడబాల అబ్బాయి (7), ఎం.పి.యు.పి.స్కూల్, అడ్డతీగల. ఎస్.శరత్‌చంద్ర (9), విశాఖ మోడల్ హైస్కూల్, శ్రీకాకుళం. కె.ఎస్.బి.సత్యశ్రీ (6), మాంటిస్సోరి ఇంగ్లీషు మీడియం హైస్కూలు, గుడివాడ. కె.జయమాధురి (5), తణుకు. బి.నరేష్ (8), ఎపిఎస్‌డబ్ల్యుఆర్ స్కూల్, మరిపెడ. కె.హరికిషన్ (7), సిహెచ్.నరేంద్ర, మహంతి (7), శ్రీ సుబోధనా స్కూల్, తెనాలి. జి.సాయిభరత్‌రెడ్డి (7), మోదుకూరు. సి.విజయ్ (9), జడ్‌పిమోడల్ హైస్కూల్, కొల్లాపూర్, మహబూబ్‌నగర్. కె.శివమ్మ, ఇ.మల్లయ్య, వి.ఆంజనేయులు, జె.అనూషరాణి, బి.కల్పనారాణి, సి.కళ్యాణ్, జె.అంజి, కొల్లాపూర్, మహబూబ్‌నగర్. పి.క్రాంతి కుమార్ గౌడ్ (8), ప్రగతి విద్యాలయం, కల్వకుర్తి. యమ్.భరత్‌కుమార్ (9), ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నార్పల. కె.శ్రీతన్మయ (3), బ్రాడీపేట, గుంటూరు. ఆలూరి రాజా (6), జడ్‌పిహెచ్ హైస్కూల్, నెల్లూరు. సిహెచ్.నరేంద్ర (7), శ్రీ సుబోధనా స్కూల్, తెనాలి. ఎన్.సాయిపవన్ (7), జడ్‌పిహెచ్‌స్కూల్, మొగల్లూరు. చిలమకూరి రాజశేఖరరెడ్డి (9), శ్రీ సాయిసిద్ధార్థ స్కూల్, చిలమకూరి దిలీప్‌రెడ్డి (10), కూరిరెడ్డి కృష్ణారెడ్డి (10), వికాస్ రెసిడెన్షియల్ స్కూల్, గురజాల. ఎ.సాహిత్య లోహిత (4), ఎ.శరత్‌చంద్ర (2), పాలకొల్లు. జి.భోజరాం (9), బిసి హాస్టల్, బాసర. ఎం.కె. నూరుద్దీన్, కోరుట్ల. కె.ఎన్.ప్రణీత్ (6), గౌతమ్ మోడల్ స్కూల్, మలికిపురం, తూ.గో. ఎం. రేణుకా (3), ఎం.వెంకటేశు (9), ఎం.ప్రసాద్ (10), జడ్‌పిహెచ్ స్కూల్, చింతపర్తి, కె.భాస్కర (10), ఎస్.గౌస్ పీర్ (7), జడ్‌పిహెచ్ స్కూల్, బసినికొండ, చిత్తూరు. డి.ఇంద్రజ (9), ఎపిఆర్‌యస్‌యస్, వైరా, ఖమ్మం. జి.సందీప్ కుమార్ (10), జన్నారం, ఆదిలాబాద్. నల్లగొండ లక్ష్మణ్ (10), జేసు హృదయ హైస్కూల్, తల్లాడ, ఖమ్మం. ఎం.సందీప్ కుమార్ (7), ఎంపియుపిస్కూల్, తిరుపతి. ఎం.రాజేందర్ (2), ఎం.సంతోష్‌నాయక్ (9), రాజానాయక తండ, జలాల్‌తండ. ఎం.మౌనిక (8), ఎం.చైత్రిక (5), వైజాగ్. పన్నాల సృజన (7), పన్నాల మనస్విని (5), సెయింట్ జోసఫ్ హైస్కూల్, ఊరుపేరు రాయలేదు. టి.వి.ఎల్.నాయక్, శ్రీ వాణి విద్యాలయం, జనగాం.ఎమ్.జ్యోతిర్మయి (9), సెయింట్ జోసఫ్స్ గరల్స్ హైస్కూల్, పార్వతీపురం, విజయనగరం. డి.హర్ష (4), బెల్ అండ్ బెనెట్ స్కూల్, అద్దంకి. కె.మణిదీప్ (9), టంగుటూరు, ప్రకాశం. కె.శౌర్య, రేపల్లె, గుంటూరు. ఓగిరాల అనిరుద్ కృష్ణ, నెల్లూరు. ఉక్కుమల్లి రోజీమేరి (6), ఎపిఎస్‌డబ్ల్యుఆర్‌స్కూల్, రేపల్లె. వంగు సందీప్ చారి (9), నక్కా క్రాంతి కుమార్ (9), సాందీపని హైస్కూల్, మంచిర్యాల, ఆదిలాబాద్.

వీరివీరి గుమ్మడిపండు వీరి పేరేమి?

హలో! ఈ వారం వీరి వీరి గుమ్మడి పండులో వచ్చినదెవరో చెప్పకోండి చూద్దాం. ఏంటీ చూసీ చూడగానే తెల్సిపోయిందా? మరైతే వెంటనే కార్డుమీద రాసి పోస్టు చెయ్యండి. ఏంటి కొద్దిమంది మాత్రం అయోమయంగా చూస్తున్నారు! ఓ మీకు తెలీలేదా? మరైతే ఓ క్లూ ఇమ్మంటారా! ఈయన భారతదేశంలోకెల్లా గొప్ప లెక్కల పండితుడు. ఇప్పడు ఓకేనా! మరి మా చిరునామా: **వీరి వీరి గుమ్మడి పండు**, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాద్.

18.12.05 సమాధానం:
విల్బర్ట్ రైట్, ఆర్విల్లీ రైట్

అట్టమీది కథ



వి.వి.వరప్రసాద్

ఇ-మెయిల్... సమాచార సాంకేతిక విప్లవ ప్రభావంతో ప్రపంచాన్ని చిన్న కుగ్రామంగా మార్చిన ఇంటర్నెట్ మనకు అందించిన అపూర్వ సాధనం. మనస్సు గాలి కంటె వేగంగా పరుగులెత్తుతుందని మన పెద్దలు చెప్పిన మాట ఎలా నిరూపించగలమో కానీ... ఇప్పుడు అంతకంటె వేగంగా పరుగెత్తుతోంది ఈ-మెయిల్. ఇవాళ్టి క్రిస్టమస్, రాబోయే హేపీ న్యూ ఇయర్, సంక్రాంతి శుభాకాంక్షలు చెప్పకోవడానికి ఇ-మెయిలుత్తరాలు క్లిక్ మనబోతున్నాయి.

ఇ-మెయిల్

తోకలేని పిట్టకు నె'ట్టక్క'లు

ఇ-మెయిల్‌తో ప్రపంచంలోని ఏ మూలనుంచయినా, ఏ క్షణంలోనయినా సమాచారం పొందగల సౌలభ్యం ఏర్పడింది. మన మిత్రులతో ఉత్తర ప్రత్యుత్తరాలకు, అభిప్రాయాలను పరస్పరం పంచుకునేందుకు దీనిని అత్యుత్తమ సాధనంగా చెప్పుకోవచ్చు. సమకాలీన అంశాలపై మన అభిప్రాయాలను ఇతరులతో పంచుకోవటం కొత్త అంశమేమీ కానప్పటికీ ఇంతకు ముందు ఇది చర్చా వేదికలు, ఉత్తర ప్రత్యుత్తరాలు...మరికొంత ముందుకెళ్తే టెలిఫోన్ సంభాషణల ద్వారా జరిగేది. ఇంటర్నెట్ ప్రాచుర్యంలోకి వచ్చిన తరువాత తమకంటూ ఓ వెబ్‌సైట్ తయారు చేసుకుని ఆ సైట్ ద్వారా నచ్చిన అంశాలపై అభిప్రాయాలను వెలిబుచ్చే అవకాశం ఈ-మెయిల్ కల్పిస్తోంది. మనకు ఓ కంప్యూటర్, దానికి ఇంటర్నెట్ కనెక్షన్ వుంటే చాలు... ఇక ప్రపంచం మన ముంగిట్లో వున్నట్లే!

ఆర్పానెట్ అరుదెంచెనహో...!

ప్రస్తుతం మనం ముద్దుగా పిలుచుకుంటున్న ఇంటర్నెట్ తొలినాటి పేరే ఆర్పానెట్. ఆర్పానెట్ ఆధారంగా ఒకరితో ఒకరు మాట్లాడుకునే విధానానికి 70వ దశకం మొదట్లో బీజం పడింది. ప్రచ్ఛన్న యుద్ధం జరుగుతున్న రోజుల్లో అప్పటి సైనిక అవసరాలకు అనుగుణంగా కంప్యూటర్ పరిశోధనలు కొనసాగాయి. ఇందుకు సంబంధించిన సాంకేతిక ప్రణాళిక, డిజైనింగ్, నిర్మాణం వంటి అన్ని పనులకు అమెరికాకు చెందిన "అడ్వాన్స్‌డ్ రిసెర్చ్ ప్రాజెక్ట్స్ ఏజెన్సీ" (అర్పా) నిధులు సమకూర్చింది. దీని పేరుతోనే ఇది 'అర్పానెట్'గా రూపొందింది. ఎలక్ట్రానిక్ మెయిల్ (ఇ-మెయిల్‌పూర్తిపేరు) ప్రజల నిత్యావసరాల్లో ఒకటిగా మారుతుందన్న విషయాన్ని అప్పట్లో ఎవరూ ఊహించి వుండరు. 1969లో ఆర్పానెట్ అందుబాటులోకి వచ్చిన తరువాత 1971లో ఈ 'మెయిలుత్తరం' అనూహ్యంగా వెలుగులోకి వచ్చింది.

దీనినుండే ప్రస్తుత ఇంటర్నెట్ కమ్యూనికేషన్ విధానం అభివృద్ధి చెందింది. 70, 80ల నాటి ఆర్పానెట్ వర్క్‌కు ఇతర వైడ్ ఏరియా నెట్‌వర్క్‌లు అనుసంధానం కావటంతో 80వ దశకం పూర్వార్ధానికి ఇది ఒక కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌గా స్థిరపడింది. అర్పానెట్‌పై అభివృద్ధి చెందిన ఫైల్ ట్రాన్స్‌ఫర్ ప్రోటోకాల్, ఎలక్ట్రానిక్

ఆర్పనెట్ ఇదే



ఇ-మెయిల్ పంపేటప్పుడు...

మిస్టర్, మిసెస్, సర్, మేడం, డాక్టర్ వంటి గౌరవ వాచకపదాలను, 'ప్లీజ్', థాంక్యూ వంటి మర్యాదార్థకాలు ఉపయోగించటం ఉత్తమం.

ఇ-మెయిల్‌కు జవాబిస్తున్న సందర్భంలో మనకు సందేశం పంపిన వ్యక్తి మొదటి పేరును ఉపయోగించాలి.

'మీరు క్షేమంగా వున్నారని తలుస్తాను' అంటూ ఎదుటి వారి క్షేమసమాచారాలపై ఆసక్తి చూపుతాం. ఇ-మెయిల్స్‌లో ఇటువంటి సందర్భాల్లో కొన్ని చిహ్నాలు (ఐకాన్స్) ద్వారా మన ఆసక్తిని తెలియచేస్తాం. వ్యక్తులు, మిత్రులకైతే ఈ ఐకాన్స్ ఫర్వాలేదు. మన బాస్‌కో లేదా క్లయింట్లకో జవాబులు రాసినపుడు మాత్రం మాటలకే పరిమితమై వుండటం ముఖ్యం. మన సందేశాల్లో కేపిటల్ లెటర్స్ (అప్పర్ కేస్) అక్షరాలు ఉపయోగించటాన్ని సాధ్యమైనంత వరకూ నివారించుకోవటం ఉత్తమం. అటువంటి సందేశాలు మనం బిగ్గరగా అరచి చెబుతున్న భావాన్ని ఎదుటి వారికి కలిగిస్తాయి. మీ మెయిల్స్‌లో అనవసరపు సోది లేకుండా చూసుకోవటంగా, అవసరమైన వివరాలివ్వటంగా ఉండాలి.

అబ్రివేషన్ల జోలికి పోకుండా వుండటమే మేలు. You బదులుగా U, టు (to), టూ(too) అనే పదాలకు బదులుగా 2 అంకెను వాడటం, 'ప్లీజ్' అనటానికి Plz అన్న సంక్షిప్త పదాన్ని వాడొద్దు. వ్యక్తిగతమైన ఇ-మెయిల్స్‌కు అయితే ఫర్వాలేదు కానీ, వృత్తిపరమైన, వాణిజ్యపరమైన ఇ-మెయిల్స్‌కు మాత్రం ఇవి అంతగా నప్పవు. అయితే వీటలో కూడా మిస్టర్ (Mr), మీ సమాచారం కోసం (for your information-FYI) వంటి సంక్షిప్త పదాలు ఉపయోగించవచ్చు. అదేవిధంగా ఇది ఆరు, లేదా ఏడు పదాలకు మించకుండా వుండటమూ ముఖ్యమే. మనం పంపే సందేశం సారాంశాన్ని సంక్షిప్తంగా చెప్పటమే సబ్జెక్టులైన్ ముఖ్యోద్దేశం. ఇందుకు సంబంధించి మనం టైపు చేసిన సందేశాన్ని, జతపరిచే అటాచ్‌మెంట్స్‌ను ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకోవాల్సి వుంటుంది. మన ఇ-మెయిల్ అకౌంట్స్‌ను తరచుగా చూసుకుంటూ మనకు వచ్చిన మెయిల్స్‌కు తక్షణం స్పందించటం, వాటిని క్రమపద్ధతిలో పెట్టుకోవటం, అవసరంలేని వాటిని చెత్తబుట్ట (trash) లో పడవేయటం వంటి చర్యలు ప్రధానమైనవి.

మెయిల్, రిమోట్ లాగిన్ వంటివి ప్రస్తుత ఇంటర్నెట్ వినియోగదారులకు ప్రధాన సాధనాలుగా మారాయి.. అయితే అర్పానెట్‌ను కమ్యూనికేషన్ సాధనంగా గుర్తించటానికి చాలాకాలం పట్టింది. 1971లో నెట్‌వర్క్ ఇ-మెయిల్‌ను వినియోగంలోకి తెచ్చిన తరువాత అర్పానెట్ నిర్మాతలు సాంకేతిక వనరులకోసం అన్వేషణ ప్రారంభించారు. ఈ వనరులను ఇతరులతో పంచుకోవటం ద్వారా వీటిని తిరిగి కనిపెట్టాల్సిన అవసరం వుండదని వారు భావించారు. ఈ ఇంటర్నెట్ విప్లవం సంభాషణామాధ్యమాన్ని తగ్గించి, అక్షర సందేశాల ప్రాధాన్యాన్ని పెంచింది. ఇ-మెయిల్ మనం టెలిఫోన్‌లో మాట్లాడుకునే దానికన్నా వేగంగా, చౌకగా సమాచారాన్ని అందచేస్తుంది. దీనితో పాటు టెలిఫోన్‌లో లేని మరో సౌకర్యం, సమాచారానికి సంబంధించిన రాతప్రతిని మనం తరువాత ఎప్పుడన్నా వినియోగించుకునే సౌలభ్యం. ఒకే వ్యక్తి అనేకమందికి కమ్యూనికేషన్ పంపటానికి ఇ-మెయిల్ భలే ఉపయోగపడింది. అదే విధంగా ఒక గ్రూపు మరో గ్రూపుకి సమాచారం పంపేందుకు ఎలక్ట్రానిక్ కాన్ఫరెన్సింగ్, బులిటెన్ బోర్డ్స్ ముఖ్య సాధనాలుగా అందుబాటులోకి వచ్చాయి. వైవిధ్యమైన సమాచారాన్ని పంపుకునేందుకు ఫైల్ అటాచ్‌మెంట్స్‌ను అభివృద్ధిపరిచారు. దీనితో లిఖితపూర్వక సమాచారంతో పాటు చిత్రాలు, వీడియో క్లిప్పింగ్‌ల వంటి వాటిని కూడా ఇ-మెయిల్ ద్వారా పంపే వెసులుబాటు కలిగింది.

ఇ-మెయిలు ఉపయోగాలు ఇన్నీ

అన్నీ కావయా...!

ఇ-మెయిల్స్ ద్వారా మనం విజ్ఞానాన్ని పెంచుకోవచ్చు. వివిధ దేశాలలో వున్న వార్తా పత్రికలను మన అందుబాటులోకి తెచ్చుకోవచ్చు. దూరప్రాంతంలో వున్న మిత్రులతో ఛాటింగ్ ద్వారా సంభాషించవచ్చు. విద్యావేత్తలు పలువురు తమ సమయాన్ని ఎక్కువగా గ్రూప్ మెయిల్స్ పంపేందుకే వినియోగిస్తున్నారు. బ్రిటన్‌లో ఈ గ్రూప్ డిస్కషన్లకు సంబంధించిన మెయిల్ డేటా బేస్‌ను యూనివర్సిటీ ఆఫ్ న్యూకాజిల్ నిర్వహిస్తోంది. ఇ-మెయిల్ అనేక విలువైన అవకాశాలను మన ముందుకు తెస్తోంది. ఇది మిత్రుల మధ్య సమాచార పంపిణీకే కాక అధ్యాపకుల నుండి సందేహాలను తీర్చుకునే సాధనంగాఉపయో గపడుతుంది. దీనితో పాటు ప్రేమికులు తమ ప్రేమను తెలుపుకునేందుకు కూడా ఇది ఉపయోగపడుతోంది. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిన ప్రస్తుత సమయంలో ఇ-మెయిల్ పంపేందుకు కంప్యూటర్లు, ఇంటర్నెట్ కనెక్షన్ల అవసరం ఏ మాత్రం అక్కరలేని పరిస్థితి వచ్చింది. మొబైల్ ఫోన్‌లు ఇంటర్నెట్ సామర్థ్యాన్ని కలిగి వుండటంతో యువతరం ఎక్కువగా వీటినే తమ సమాచార సాధనంగా వాడుకుంటోంది. కెమెరా ఫోన్‌లు అందుబాటులోకి రావటంతో ఫొటోలు, వీ డి యో ల

క్లిప్పింగ్‌లు ఈ మొబైల్ ఫోన్ల ద్వారా పంపే సౌలభ్యం ఏర్పడింది. ఇటీవలి కాలంలో అభినందన సందేశాలు (greetings)కు కూడా ఇ-మెయిల్స్ ప్రధాన వాహకాలయ్యాయి.

ఇక వాణిజ్య కార్యకలా పాలకు ఇ-మెయిల్ అందిస్తున్న సాయం గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. మన ఉత్పాదనలకు సంబంధించిన సమాచారాన్ని పలువురు వినియో గదారులకు పంప టానికి ఈ మెయిల్స్ ఉపయో గపడుతున్నాయి. వాణిజ్యపరంగా దీని ప్రాధాన్యత మరీ పెరిగింది. ఉద్యోగ సంస్థల యాజమాన్యాలు తమ ఉద్యోగులు ప్రతి ఒక్కరికీ పేరుపేరునా మెమోలు రాయటానికి బదులుగా ఇ-మెయిల్స్‌తో అందరికీ ఒకేసారి సమాచారాన్ని చేరవేస్తున్నారు.

ఇ-మెయిల్ గ్రీటింగందుకోండి మేడమ్!

గతంలో ఈ అభినందన, శుభాకాంక్షల సందేశాలను పంపేందుకు తగిన వాటిని వెతుక్కోవటం, పోస్టాఫీసుకు వెళ్లి దానిని పోస్టు చేయటం, అది అందేందుకు సమయం పడుతుంది. ఇప్పుడు ఇంటర్నెట్ సంస్థలైన యాహూ డాట్ కామ్, గూగుల్ డాట్ కామ్, రెడిఫ్ డాట్ కామ్ మెయిల్, హాట్ మెయిల్, జి మెయిల్ లాంటి ఇంటర్నెట్ సైట్‌లు పండుగలకీ పబ్బాలకీ స్పెషల్ ఆఫర్‌లో వారే అనేక గ్రీటింగ్ కార్డులు నెట్‌తెరమీద పరిచేస్తున్నారు. ఇంకేముంది కష్టం చెప్పండి... వాటిల్లో మనకు నచ్చినవాటిని ఎంపిక (select) చేసుకుని అభినందన/శుభాకాంక్షల సందేశాన్ని టైప్ చేసి పంప(by hitting send)టమే. అత్యధిక శ్రమతో కూడిన ఈ పనిని అతి సులువు చేసిన ఘనత ఇ-మెయిల్‌దే. ఇంకెందుకాలస్యం...మీకు నచ్చినవారికి నచ్చిన గ్రీటింగ్ సెలెక్ట్ చేసేయండి... క్లిక్ మనిపించండి. ఈపాటికీ క్రిస్మమస్ గ్రీటింగ్స్ చెప్పుంటే సరే...లేదా వెంటనే సిస్టమ్ ముందు కూర్చోండి. క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు చెప్పేసేయండి. ఒకటి రెండ్రోజులాగండి. హేపీ న్యూ ఇయర్ గ్రీటింగ్‌లు క్లిక్కనేసేయండి. ఆనక సంక్రాంతి శుభాకాంక్షలకు కూడా రెడీ అయిపోండి మరి!

ఇ-మెయిలుకీ ఇబ్బందులున్నాయి!

కత్తికి రెండు వైపులా పదును ఉన్నట్లే ఇ-మెయిల్ మంచితో పాటు కొన్ని ప్రతికూలతలను కూడా మన ముందుకు తెచ్చింది. ఇ-మెయిల్ దుష్పరిణామాలకు నిలువెత్తు సాక్ష్యం మన రాష్ట్రంలో కోలా కృష్ణమోహన్ ఉదంతం. దొంగ ఇ-మెయిల్ సృష్టించటం ద్వారా అతడు అటు ప్రభుత్వాన్ని, ఇటు ప్రముఖులను, ప్రజలను కూడా కోట్లాది రూపాయలకు మోసం చేయగలిగాడు. మరో ఉదంతం ఇటీవల సంచలనం సృష్టించిన పార్లమెంట్‌కు బాంబు బెదిరింపు సంఘటన. ఇది కూడా ఇ-మెయిల్ ద్వారా జరిగిందే. ఇక ఇ-మెయిల్స్ ద్వారా కొందరు ఆకతాయిలు మహిళలకు బెదిరింపులు, అసభ్య మెయిల్స్ పంపి వారిని వేధిస్తుండటం కూడా ఈ దుష్పరిణామాల్లో భాగంగా మారింది. సెల్‌ఫోన్‌లకు కెమేరాలుండటంతో తాము నమ్మించిన అమ్మాయిల అశ్లీలదృశ్యాలను చిత్రించి, ఇ-మెయిలింగ్ ద్వారా సర్క్యులేట్ చెయ్యడంకూడా మరో చెడు ఉదాహరణ. ఈ సైబర్ నేరాల నిరోధానికి ప్రభుత్వం ఒక ప్రత్యేక విభాగాన్నే ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏర్పడటం విశేషం. కంప్యూటర్ నెట్‌వర్క్‌ను నాశనం చేసే వైరస్‌లు ఇ-మెయిల్ ద్వారానే వ్యాప్తి చెందుతున్నాయి. మన ఇ-మెయిల్ అకౌంట్‌లోకి అక్కరలేని మెయిల్స్ వందల సంఖ్యలో వచ్చి పడుతుంటాయి. వీటిలో కొన్నింటిని తాకటం అత్యంత ప్రమాదకరం. పొరపాటున వీటి జోలికి వెళ్తే చాలు... అవి మన కంప్యూటర్ నెట్‌వర్క్‌లో ప్రవేశించి మనం ప్రాణప్రదంగా దాచుకున్న మొత్తం సమాచారాన్ని ధ్వంసం చేస్తాయి. ఇందుకు విరుగుడు కూడా ఇ-మెయిల్స్ ద్వారానే మనకు అందుతుండటం విశేషం.

❖

ఇ-మెయిల్‌లో....

అసింక్రొనస్ కమ్యూనికేషన్ (asynchronic comminication): మనం టైపు చేసి పంపిన సందేశం పూర్తి రూపమే ఇది. దీనిని అందుకున్నవారు తరువాత ఏ సమయంలోనైనా చదువుకునే వీలుంది. (ఉదా: ఇ-మెయిల్, ఎలక్ట్రానిక్ కాన్ఫరెన్సింగ్).

సింక్రొనస్ కమ్యూనికేషన్: ఇందులో మనం పంపే సందేశాన్ని అందుకునే వ్యక్తి అటువైపు కంప్యూటర్ ముందు సిద్ధంగా వుంటారు. పరస్పరం మాట్లాడుకున్న విధంగా సందేశాలను పంపుకోవటం. దీనినే వీడియో కాన్ఫరెన్సింగ్‌గా చెప్పుకోవచ్చు.

అటాచ్‌మెంట్స్ (attatchments): విడి ఫైల్స్, (ఇందులో అక్షరసందేశాలు లేదా గ్రాఫిక్స్, శబ్ద సందేశాలు, వీడియో, యానిమేషన్, డేటా, ఎగ్జిక్యూటబుల్ ప్రోగ్రామ్స్) వంటివి ఇ-మెయిల్‌లో భాగంగానే పంపబడతాయి.

క్లయింట్ సాఫ్ట్‌వేర్ (client software): మన కంప్యూటర్ లోకల్ డ్రైవ్‌లో ఈ-మెయిల్ సందేశాలు పంపటానికి, అందుకోవటానికి వీలుగా ఏర్పాటు చేసిన సాఫ్ట్‌వేర్ (ఉదా. సిమియోన్, పైన్, నెట్‌స్కేప్ కమ్యూనికేటర్, యాహూ మెసెంజర్ వంటివి)

డిస్కషన్ గ్రూప్: ఒక నిర్ధారిత అంశంపై మనం పంపిన సందేశాలు అందుకునే బృందం. వీరు మనతో తమ అభిప్రాయాలను పంపిణీ చేసుకుంటారు.

ఎలక్ట్రానిక్ కాన్ఫరెన్సింగ్: కొన్ని డిస్కషన్ గ్రూపులు ఒక వేదిక (సాధారణంగా ఇది ఒక వెబ్‌సైట్) ద్వారా సమావేశం కావటం. ఇందులో వారి భావాలను ఈ-మెయిల్ సందేశాల ద్వారా పరస్పరం పంపుకుంటారు. దీనినే ఇంటర్నెట్ రిలే ఛాటింగ్‌గా కూడా చెప్పవచ్చు.

ఫ్లేమింగ్: ఇంటర్నెట్ ఛాటింగ్‌లో కొందరు వినియోగదారులు రిప్లయ్ (reply) బటన్‌ను విచక్షణా రహితంగా ఉపయోగిస్తూ ఎదుటి వారికి విసుగుతెప్పిస్తుంటారు. ఈ తరహా ఈ మెయిల్స్ తీవ్ర వాగ్యుద్ధానికి (ఫ్లేమింగ్) దారి తీస్తాయి.

గ్రూప్‌వేర్: ఇంటర్నెట్ మాధ్యమం ద్వారా మనకు అనువైన సాఫ్ట్‌వేర్‌ను సమకూర్చుకోవటం. ఉదా: ఫస్ట్ క్లాస్, లోటస్ నోట్స్, వెబ్4&గ్రూప్స్.

స్మైలీస్: కొన్ని కారెక్టర్ల ద్వారా ఏర్పాటు చేసిన చిహ్నాలు. ఈ చిహ్నాలు వివిధ భావాలనుప్రతిబింబించటం విశేషం.

స్పామింగ్: మనకు అవసరం లేని ఈ-మెయిల్స్ వాణిజ్యప్రకటనలకు సంబంధించి వుంటాయి.

థ్రెడ్: మనం ఒకే అంశానికి సంబంధించిన ఈ మెయిల్స్‌తో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నప్పుడు సాఫ్ట్ వేర్ ఆటోమేటిక్‌గా సబ్జెక్ట్ లైన్‌ను జనరేట్ చేస్తుంది. దీనినే థ్రెడ్ అంటారు.

డాక్టర్ నాగినేని భాస్కరరావు

కాల్షియం పాంటోథినేటు



బి కాంప్లెక్స్ గ్రూపుకు చెందిన విటమిన్ బి5ను కాల్షియం పాంటోథినేటు లేక పాంటోథినిక్ యాసిడ్ లేక పాంటోథినేటు అంటారు. ఇది నీటిలో కరిగే విటమిన్. ఇది కో-ఎంజైము-ఎ యొక్క ముఖ్యమైన భాగం. హీమ్, గ్లైసిన్లు ఉత్పత్తికి సంబంధించిన జీవక్రియల చర్యలలో కో-ఎంజైము-ఎ అవసరమున్నది. కొవ్వు జీవక్రియలో, కొలెస్టరాల్, స్టెరాయిడ్ హార్మోన్ల తయారీలో కో-ఎంజైము-ఎ అవసరం. పిఎబిఎ, ఖోలిన్ ఉపయోగించడంలో కాల్షియం పాంటోథినేటు అవసరం.

చిన్న ప్రేవుల్లో ఉండే బ్యాక్టీరియా దీనిని ఉత్పత్తి చేస్తాయి. రోజుకు రెండు నుంచి పదిహేను మిల్లీగ్రాముల కాల్షియం పాంటోథినేటు అవసరం. పాంటోథినిక్ యాసిడ్ పిల్లలు, శిశువుల పెరుగుదలకు అత్యవసరం. దీని లోపం ఉన్న వారిలో పాదాలలో తిమ్మిరి, తిమ్మిరిగా ఉంటుంది. కాళ్లలో మంటలు పుడతాయి. ఇంకా వాంతి వచ్చినట్లు ఉండటం, వాంతులు కావడం, చిరాకు, రక్తహీనత, సరిగా పెరుగుదల లేకపోవడం, బరువు పెరగకపోవడం మొదలగు లక్షణాలు ఉంటాయి.

కాల్షియం పాంటోథినేటు వేడివల్ల, వంట చేసేటప్పుడు కొన్ని పద్ధతుల వల్ల, సారాయి వల్ల, కెఫిన్ వల్ల, కొన్ని సల్ఫా మందుల వల్ల నాశనం చేయబడుతుంది. కాల్షియం పాంటోథినేటు మాంసం, ధాన్యాలలో, ఆకు కూరలు, ఈస్టు, జీడిపప్పు, వేరుశనగ విత్తనాలు, నట్స్, క్రూడ్ (శుద్ధిచేయని) అనగా ముడి మొలాసెస్‌లో సమృద్ధిగా లభిస్తుంది.

ఖోలిన్

ఎసిటైల్ ఖోలిన్, ఫాస్ఫోలిపిడ్లు, బీటేన్‌లకు తయారీ ముందు దశలో ఉండేది ఖోలిన్. ఖోలిన్ జీవ కణాల పొరల నిర్మాణ సమగ్రతకు అవసరం. నరాల ద్వారా ఖోలిన్ సంబంధించిన సమాచారాన్ని ప్రసారం చేయడానికి కొవ్వు, కొలెస్టరాల్ జీవ క్రియలకు, కణాల పొరల మధ్య హెచ్చరికలకు ఖోలిన్ అవసరం.

పెద్దలకు రోజుకు మగవారికి 550 మి.గ్రా., ఆడవారికి 425 మి.గ్రా. ఖోలిన్ అవసరం. ఖోలిన్ ఒక ముఖ్యమైన ఆహారం అయితే కొన్ని ప్రత్యేక ఒత్తిడి ఉన్న పరిస్థితుల్లో విటమిన్ కన్నా తక్కువగా ఉపయోగించబడుతుంది. ఇది కాలేయంలో ఉత్పత్తి చేయబడుతుంది. కేవలం ఇంజక్షన్ ద్వారా, సిర ద్వారా ఆహారం తీసుకున్న రోగుల్లో ఖోలిన్ లోపం వస్తుంది. లోపం వల్ల కొవ్వు కాలేయం వస్తుంది. రక్తంలో ట్రాన్స్‌ఎమైనేజ్ స్థాయి పెరుగుతుంది. ప్లాస్మా ద్రవంలో తక్కువగా ఉన్న ఖోలిన్ స్థాయిని బట్టి లోపాన్ని నిర్ధారణ చేయవచ్చును. కొలెస్టరాల్, హెమోసిస్టిన్ స్థాయిని తగ్గించే శక్తి ఉన్న ఖోలిన్‌ను మతిమరుపుకు, మందమతికి, గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఉన్న వారికి చికిత్సలో ఉపయోగిస్తారు. ❖

కొత్త మందు

"నేను మీకు ఒక కొత్త మందు రాద్దామనుకుంటున్నాను తీసుకుంటారా" అన్నాడు డాక్టర్.

"డాక్టర్... నేను ఔషధ పరీక్షలకు బలి అవుతున్న జీవులు అనే వ్యాసం రాస్తున్నా, అది పూర్తి అయిన తరువాత ఆ మందు ఉపయోగించవచ్చా?" అన్నాడు పేషెంట్.

\- సత్య

కథ

పుత్రరత్నం

దస్తగిరి

బాంబులు, హత్యలకు... కడప, కర్నూలే చిరునామా అనుకుంటిమి. మరిప్పుడు అనంతపురం వాటి తాతయ్యింది. రెన్నాళ్లకిందట ఒక ముఠానాయకుణ్ని మరో ముఠావాళ్లు ముక్కలుగా నరికినారంటనే" అన్నాడు వెంకటేశ్వర్లు.

నవ్వీనవ్వనట్లుగా నవ్వినాడు జగన్నాథం సమాధానంగా. చాలా సంవత్సరాల తరువాత జగన్నాథమూ, వెంకటేశ్వర్లూ కలునుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను తలుచుకుంటూ రోడ్డుపై నడుస్తున్నారు.

"మీ అన్న ఎట్టున్నాడు" అడిగినాడు జగన్నాథాన్ని వెంకటేశ్వర్లు.

"హి ఈజ్ వెరీ హ్యాపీ. మా వదిన తెలివివంతురాలు, వినయంతురాలు. పిల్లలు అపర సరస్వతులు" అన్నాడు జగన్నాథం.

"అంటే... లక్ష్మీపుత్రులు కాదన్నమాట. ఇక నీ పిల్లల విషయమేమి?" ప్రశ్నించాడు వెంకటేశ్వర్లు.

"నాకు ఒక కూతురు, ఒక కొడుకే గదా!" అన్నాడు జగన్నాథం

''ఇంకేమయ్యా! నీకన్నా అదృష్టవంతుడెవరు? తక్కెడ సమతూకం గదా!" అన్నాడు వెంకటేశ్వర్లు.

"ఎవరి అదృష్టం వారిది. కూతురిని బావమరిదికిచ్చి పెండ్లి చేసినాను. ఫొరెన్సు డిపార్టుమెంటులో పనిచేస్తాడు" అని వివరించాడు జగన్నాథం

"ఇంకే... అడవులకు రాజు! కోరినంత కష్టం లభిస్తుంది. నీ కొడుకునెట్ల తీర్చినావో?" ఆసక్తిగా అడిగినాడు వెంకటేశ్వర్లు.

''పిచ్చివాడా! మన చేతుల్లో ఏముంటుంది? నిమిత్తమాత్రులం. రాతలు రాసేది రాజకీయ నాయకులు. నా పుత్రరత్నమా? ద గ్రేట్ అశోకా ఎంపరర్. హై స్కూలు చదివేటప్పుడే అక్కడికీ ఇక్కడికీ పోతావుంటే...'వాణ్ని బండి దారి తప్పుతుందే' అనుకున్నా. 'చూడ్నాయనా! ఐదు కాకపోతే పది ఖర్చుపెట్టుకో. కడుపునిండా తిను. మినిమమ్ క్వాలిఫికేషన్ చాలు. ఉద్యోగం వద్దు. ఉన్నదాన్ని వడ్డీలకు తిప్పుకుంటే వైభవంగా బతకొచ్చు' అని హితబోధ చేసినా. దిక్కుతెలీకుండ దుగ్గ మొగం చూసేటప్పటికి వాడికి సినిమా పిచ్చి పట్టుకుంది. అభిమాన సంఘాలు, శతదినోత్సవ వేడుకలు, కొట్టాటల బుజుగులో చిక్కుకున్నాడు.

"టెన్త్ అన్నా పాసైనాడా?"

"కాపీలందించినా నో యూజ్. ఏ ప్రశ్నకు ఏ జవాబో తెలిసేడిస్తేగదా! ఇక ఇంటి దగ్గరే చిన్న బీడీ బంకు పెట్టుకుని బతకరా... అంటే 'ఐ డోంట్ వాంట్ యువర్ సజెషన్' అన్నాడు. సొంతంగా బిజినెస్ మొదలు పెట్టినాడు. రెన్నాల్లకే అది బాగాలేదన్నాడు. చెన్నై పోయి స్మగుల్డ్ గూడ్స్ తెచ్చినాడు. అదీ మూన్నాల్ల ముచ్చటే" దిగులుగా చెప్పాడు జగన్నాథం.

"అట్టయితే వాణ్ని రాజకీయాలకు అటాచ్ చేస్తే సరిపాయ" వెంకటేశ్వర్లు.

"అట్టే అయింది. పెద్దపెద్ద రాజకీయ హస్తాలు వాడి వెంట పడినాయి. అసెంబ్లీ ఎలక్షన్లలో గలాటంతా వానిదే. మునిసిపల్ ఎలక్షన్లలో కౌన్సిలర్ అయినాడు. వీడేదో సంగసేవ చేస్తాడని ఓట్లేసినారంటావా? కాదు భయపడి గెలిపించారు" అన్నాడు జగన్నాథం

''ఉడ్‌బి మేయరుకు ఫాదర్‌వి. ఇంకేమయ్యా నీకు నొప్పి?" అన్నాడు వెంకటేశ్వర్లు.

''కొన్ని ఏండ్లుగా నిద్రలేదు. ప్రతిక్షణమూ భయమే. వాడు బయటికి పోతే ఇక తిరిగి రాడేమోనని భయం. ఆసుపత్రులు, స్టేషనులు, కోర్టులు వీటి చుట్టూనే వాడి రోజువారి జీవితం" ఆవేదనతో మాటలు పెగలక ఆపినాడు జగన్నాథం.

''బాగుందే! అంతమాత్రం భరించకపోతే ఎట్టా? చిన్నచేపను పెద్దచేప మింగుతుంది" అంటూ ఇంకా ఏదో చెప్పబోయాడు వెంకటేశ్వర్లు.

చాలించమన్నట్లుగా చేయడ్డం పెట్టినాడు జగన్నాథం

"చిన్న జంతువును పెద్ద జంతువు తింటుంది. ఆటికే ఫుల్‌స్టాప్ కాదు. ఆ పెద్ద జంతువును మరో పెద్ద జంతువు తింటుంది. పరస్పరం పీక్కుతినే జంతు ప్రవృత్తి మనిషికెందుకు? ఇగో! చెప్తావున్నా విను. రెన్నాళ్లకిందట ఎవరో ఎవర్నో చంపినారంటివే. ఆ చచ్చినవాడే నా పుత్రరత్నం... ది గ్రేట్. ఇగో ఇందాకే స్మశానం నుండి వాడి అస్తికలు తెచ్చా" అన్నాడు జగన్నాథం.

❖



మీ మాటలను వినడానికి పిల్లలు ఉత్సాహం చూపిస్తారు. సరిగ్గా ఇప్పుడే... మీరు వారి మనోభావాలను మెచ్చుకోండి. ఫలితంగా మీ మధ్య అనుబంధం బలపడుతుంది. ఆ తర్వాత

హిప్నో కమలాకర్

కౌన్సెలింగ్ సైకాలజిస్ట్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ట్రైనర్,
ఫోన్ : 9849130141

వీరవాయింపుడు... బాబోయ్!



టీనేజీ పిల్లలకు తల్లిదండ్రులు అనేక విషయాలు చెప్పాల్సి ఉంటుంది. దీన్ని కొంతమంది తల్లిదండ్రులు 'విషయం తెలియజేయడం' వరకే పరిమితం చేస్తే... మరికొందరు "నువ్విలా చెయ్యి", "ఇలా ఉండు" అంటూ శాసిస్తారు. ఈ రెండు పద్ధతుల్లోనూ తల్లిదండ్రుల మాటలను పిల్లలు వినరు. విన్నట్లు నటిస్తారు. వారు చేయవలసిన దానిని చేస్తూనే ఉంటారు. అందుకే... మీరు మీ స్నేహితులతో, బంధువులతో ఎలా వ్యవహరిస్తారో అలానే మీ పిల్లలతోనూ మెలగండి. మీ ప్రతిపాదనను ఒక కొత్త వ్యక్తికి ఎలా చెప్తారో... అదేవిధంగా మీ పిల్లలకూ చెప్పండి. మీ మాటలద్వారా మీ మనోభావాలను వ్యక్తంచేయండి. ప్రేమను ప్రదర్శించండి.

మీ ప్రేమను వ్యక్తపరచండిలా...

చాలామంది తల్లిదండ్రులు పిల్లలపై తమకు గల వాత్సల్యాన్ని వ్యక్తంచేయడానికి వెనుకంజ వేస్తారు. తమ మనసులో ఉన్న ప్రేమను బాహాటంగా వ్యక్తంచేయడానికి తటపటాయిస్తారు. శాసనాలను అమలుజరిపే అధికారుల్లా పిల్లలతో వ్యవహరిస్తారు. అలా చేయకండి. మీ పిల్లలతో ఎక్కువసేపు గడిపేందుకు ప్రయత్నించండి. అందువల్ల మీకూ, మీ పిల్లలకు మధ్య ఒక చక్కని అవగాహనేర్పడుతుంది. మీ మాటలను వినడానికి పిల్లలు ఉత్సాహం చూపిస్తారు. సరిగ్గా ఇప్పుడే... మీరు వారి మనోభావాలను మెచ్చుకోండి. ఫలితంగా మీ మధ్య అనుబంధం బలపడుతుంది. ఆ తర్వాత మీరు పెట్టే నిబంధనలను తీయండి.

ఇరవైనాలుగ్గంటలూ ఇదే పనా...!

ప్రతి ఇంటిలోనూ తల్లిదండ్రులు తమ పిల్లలపై గావుకేకలు వేస్తూనే ఉంటారు. ప్రశాంతంగా ఒక్కనిముషమూ ప్రశాంతంగా గడపరు. పిల్లలు చేసే ప్రతి పనిలోనూ తల్లిదండ్రులకు కోపం తెప్పించేది ఏదోకటి ఉంటుంది. నిజం చెప్పాలంటే టీనేజీ పిల్లలు వారి తల్లిదండ్రుల సహనానికి పరీక్ష పెడుతూనే ఉంటారు. ప్రపంచంలోనే ఉత్తమ టీనేజీపిల్లలుగా అవార్డుపొందిన వారు సైతం ఏదోక విషయంలో తల్లిదండ్రులకు చిక్కులు తెచ్చిపెడుతుంటారు. డబ్బు ఖర్చుపెడ్తారు. ఖర్చుపెట్టిస్తారు. ప్రమాదాల భారిన పడుతుంటారు. అనాగరికుల్లా ప్రవర్తిస్తారు. మొత్తంమీద టీనేజి పిల్లలెప్పుడూ తమ తల్లిదండ్రులకు చికాకును కలిగిస్తుంటారు. ఫలితంగా తల్లిదండ్రులు తమ పిల్లలపై ఉద్వేగ పూరితంగా వ్యవహరిస్తారు. ఫలితంగా చెప్పడం, బోధించడం, గైడ్‌చేయడం, పర్యవేక్షించడం, శాసించడం, సరిదిద్దడం వీటిమధ్యన ఉన్న తేడాలు సమసిపోతాయి. ఏ

సరే విధానమొక్కటే. పిల్లల్ని దండించి మార్గంలో పెట్టాలి. ఎంత ఎక్కువ దండిస్తే అంత ఎక్కువగా పిల్లలను బాగుచేయడానికి కష్టపడుతున్నట్టు లెక్క

చెప్పడం తేలికే...

చెప్పేవారికి వినేవాడు లోకువ అన్నట్లు... ఎవరికైనా ఏదైనా "చెప్పే" సమయం వస్తే... లోకంలో ఉన్న మంచినంతటినీ ఒకచోట పోగేసి, ఆ మంచితనానికి మన స్వంతజీవితాన్ని ఒక ఉదాహరణగా చేసి పిల్లలకు అందిస్తాం. ఇది మానవనైజం. "ఎదుటివారికి చెప్పేటందుకే నీతులున్నాయి" అని ఆత్రేయగారు అన్నట్లు, "చెప్పడం" అనే చర్యను నూటికి నూరుపాళ్లు పరిపూర్ణంగా చెయ్యాలనే భావన అందరికీ ఉంటుంది. టీనేజీ పిల్లల విషయంలోనూ మనమిదే చేస్తాం. ఇక్కడ నేను తల్లిదండ్రుల ప్రవర్తనను విమర్శించట్లేదు. తాము నీతిబాహ్యమైన పనులుచేస్తూ పిల్లలకు మాత్రం నీతులు బోధిస్తారని చెప్పబోవడంలేదు. చెప్పడమనే చర్యకు క్లాప్ కొట్టేసరికి తల్లి దండ్రులు బెత్తం పుచ్చుకుని, పాఠంచెప్పే బడి పంతులుగా మారతారు.



అతిగా స్పందిస్తారు. ఇది మొట్టమొదటిసారిగా 'డాడీ' అని పిలిపించుకున్ననాడే ప్రారంభమౌతుంది.

"ఒక వర్గాన్ని చీకటిలోంచి వెలుతురువైపుకు తీసుకెళ్లే ఉద్యమ నాయకుణ్ని" అనే భావన అప్పటి నుంచే ఏర్పడుతుంది. ఏ చిన్నపొరపాటు సంభవించినా అది విషమంగా మారుతుందనే అభిప్రాయమేర్పడుతుంది. దాంతో ప్రతిదీ పరిపూర్ణత ఆధారంగా పరిశీలించడం అలవాటవుతుంది. పిల్లలు తాము చెప్పింది వినాలి అంతే! అది ఏదైనా సరే... ఈ లోకంలోకెల్లా గొప్పవిషయమే. అన్నింటికన్నా ఉత్తమమైనదే అనే భావన తల్లిదండ్రుల్లో మోతాదుకు మించి ఉంటుంది. పిల్లలకు సరైన జీవితాన్నందివ్వాలన్న తపన తల్లిదండ్రుల్లో ఎక్కువగా ఉంటుంది. ఈ ఆందోళన ఫలితంగా... తమ పిల్లలకు ప్రతీదీ సరిగ్గానూ, పరిపూర్ణంగానూ ఉండాలనే చాదస్తం వారిలో ఏర్పడుతుంది. ఈ చాదస్తాన్నే వారు తమ పిల్లలపై రుద్దుతారు. ఫలితంగా అనేక సమస్యలుత్పన్నమౌతాయి.

❖

సెన్సూ కామన్ సెన్సు

నాగసూరి వేణుగోపాల్

ఏ పుట్టలో ఏముందో...

"మీ ఇల్లు బావుందే.. చాలా పెద్దగా వుంది. బయట స్థలం... అక్కడక్కడ చెట్లు... మా ఇల్లు చూడు అపార్టుమెంటు మూడో ఫ్లోరు... బస్సుల టాపులు కనబడతాయి. కానీ మట్టి కనబడదు, చెట్టు కనబడదు. పుట్ట కనబడదు".

కమల అలా అభినందించడం గీతకు మొదట బోధపడలేదు. ఎప్పుడూ అపార్ట్‌మెంటూ, లిఫ్టు అని నయగారాలూ పోయే కమలకు ఏమయ్యిందని సందేహం వచ్చింది. అలాంటి కమల ఇలా ప్లేటు ఫిరాయించడం ఆశ్చర్యం కల్గించింది. గీతకు ఇటీవల తను పర్యావరణం, దాని ప్రాముఖ్యత గురించి ఇచ్చిన క్లాసు పని చేసుంటుందని గీతకు ఆనందం వేసింది.

"అవును.... ఇలా చుట్టూ ఆరుబయలు వుంటే... చెట్లు వుంటే... గాలి వస్తుంది.... బయట కూర్చుని సేదదీరవచ్చు" అని గీత మరో చిన్న క్లాసు తీసుకోవటానికి సిద్ధమయ్యింది.

"సర్లేవే... ఉండు అలా మీ దొడ్లో కూడా ఒకసారి తిరిగి ప్రకృతిలో మమేకమై వస్తా..." అంటూ బయటకు వెళ్ళింది కమల. కమలలో వచ్చిన మార్పుకు ఆనందపడి గీత కాఫీ కాయడానికి వంటగదిలోకి వెళ్ళింది.

"చాలా ధన్యవాదాలే... నిన్న నీవు లేవు. నేను మా పక్కింటివాళ్ళం కలిసి మీ ఇంటి దగ్గరవుండే పుట్టకు పాలు పోశాము..." అని కమల చెప్పినప్పుడు గీత ఆలోచనలో పడింది.

"ఆ రోజు ప్రకృతిలో మమేకంకావడం అంటే పుట్ట కోసం వెదకడమా ? అమ్మా ! ఎంత తెలివిగలదానివే? ఆ రోజు నీవు చేసిన పని ఇదా తల్లీ..." అని గీత నోరు తెరిచింది..

"ఏం చేయనే... నగరంలో పుట్టలు దొరకడం ఎంత కష్టమో తెలుసా!... కొందరు చెత్త, చెదారం వేసి కృత్రిమంగా పుట్టలు తయారు చేసి పెడుతున్నారు. దాని పక్కనే దాక్కొని ఉండి భక్తులు వేసే గుడ్లు, పాలు లాంటివి పట్టుకుపోతున్నారు. అది తప్పుకాదుటే... పాలు తీసుకుపోతారుటే... ఇవన్నీ టీవీలో నిన్న సాయంకాలమే చూపారు. నీవు చూసేవుంటావు" అని కమల చెప్పుకుపోతోంది. గీతకూడా నిన్న కిటికి లోంచి పుట్టలో వేసిన కుంకుమ, ఆకులు, వత్తులు వగైరా.. కనబడ్డాయి. "నీ అసాధ్యం కూలా.... పర్యావరణం మీద ప్రేమ పుట్టు కొచ్చిందని కాఫీ కూడా అడగక్కముందే ఇచ్చానుకదే... నీకు సెన్స్ లేదు.. కామన్ సెన్స్ అస్సలు లేదు" అని గీత కాస్త కోప్పడింది కమలను.

"అదేంటే గీత... పుట్టను పూజించడం పర్యావరణం మీద ప్రేమ ఉన్నట్లేననుకుంటున్నానుకదే ..." అని టీవీ సీరియల్లో నటి లాగా గట్టిగా అంది కమల.

"ఆహా.... నీ బుకాయింపు కాస్త ఆపవే తల్లీ? పుట్టకు పాలు పోశావా? పాము నోట్లో పోయలేదు కదా... మరి ఉపయోగం ఏమిటి? ఇంకో విషయం తెలుసా... పాము వంటికి పాలు పడవని తెలుసా నీకు? పాలు పాముకు అలర్జీ ... నీకు అంత గౌరవముంటే పాము తోళ్ళతో చేసిన వస్తువులు వాడకు... మనం వాడే పర్సులు, బెల్టులు వాటి చర్మాలతో చేస్తారు." గీత చెబుతుంటే కమల మధ్యలో అడ్డుకుని..."నాగు పామును పూజించడం మంచిదేలే. నీకు తెలియదు" అంది.

అసలు నాగుపాము ఎలా ఉంటుందే? ఎప్పుడన్నా చూశావా నువ్వు."

"ఏంటీ...నాకు తెలియదా శనివారం, ఆదివారం. సీరియళ్లలో పాముల్ని చూడలేదనుకున్నావా? పాము పడగవిప్పితే కళ్ళజోడులాంటి గుర్తులుంటాయి" అని కమల వివరించడానికి ఎపిసోడ్ వేసే ప్రయత్నం చేసింది.

హమ్మ దొరికింది బిడ్డ అనుకుని గీత లంకించుకుంది...' అని మనం పాలుపోసే పుట్టలో పాము అసలు నాగు పాము కాదు. అది సాధారణ త్రాచుపాము మాత్రమే! అసలైన నాగు పాము దాదాపు 18 అడుగులు వుంటుంది. అంటే మనిషి ఎత్తుకు మూడు రెట్లు అన్నమాట ! అది ప్రమాదకరమైన స్థితిలో ఐదు అడుగుల దాకా పైకి లేస్తుంది. ప్రపంచం మొత్తంలో ఒక్క భారతదేశంలోనే ఇలాంటి పాములుంటాయి. కింగ్ కోబ్రా అన్నా, కళింగ పాము అన్న ఇదే తల్లీ.... ఇది అడవుల్లోనే ఉంటుంది. నీవు చెబుతున్నది సాధారణ పాము మాత్రమే.."

"అంటే నేను పాలు పోసింది నాగుపాముకి కాదా ? నీవు ఇలా మాట్లాడితే ఎలా? పాములు పగబడతాయి అంటారు మరీ? మీ పెరట్లోనే పుట్ట వుంది. జాగ్రత్త !" అని కమల అంది.

"ఇదిగో... ఇలా బెదరగొట్టాల్సిన అవసరం లేదుగానీ, ప్రకృతిలో భాగమైన మనిషి, ప్రకృతికి, తన తోటి ప్రాణులకు కీడు తలపెట్టకూడదనే అర్థాన్ని పండుగకు ఇస్తే నాకు అభ్యంతరం లేదు. సెన్స్ కానీ, కామన్ సెన్స్‌కానీ లేకుండా ఇలాంటి కాకమ్మ కబుర్లు చెప్పకు కమలా" అంటూ గీత నచ్చ చెప్పబోయింది.

"ఎవరు ఏమి చెప్పినా... కాస్త ఆలోచించవే.... ఇప్పుడు నేను చెప్పిందీ... తీసుకోకు.. కాస్త శ్రమ తీసుకుని పుస్తకాలలోపలికి వెళ్ళు. తెలిసిన విషయాలను సైన్స్‌లో స్పష్టం చేసుకో... ఇంకెవరితో అయినా చర్చించుకో... అంతేకానీ అర్థం లేకుండా వాదించకు".

కమలలోని కొద్దిపాటి సెన్సుకి ఉన్న కామన్ సెన్సు కళ్లు విప్పినట్లయ్యింది.

❖



జానేమన్ ఓ రంగస్థల అద్భుతం

జ్వాలాముఖి

సమాజంలో ఓ విలక్షణమైనవారైన వీరి బతుకుల్లోని గతుకుల్ని ఎంతో కళాత్మకంగా, మరెంతో సానుభూతి కలిగేవిధంగా మలిచిన కళాకారులు... మన చుట్టూ ఉన్న సినిమాను మరిపింపజేశారు. అంతగా కళ్లెదుట రంగస్థలిపై చక్కగా ప్రదర్శించారు.

ప్రేక్షకుల్నందర్నీ ఆకట్టుకుని కుర్చీలనుంచి కదలకుండా కట్టిపడేసిన హిందీ నాటకం "జానేమన్". ప్రకృతిరిత్యానో, బలవంతాన ఎవరో ఎత్తుకువచ్చి అంగవిచ్ఛేదన చేసి 'వదిలేస్తే' కొజ్జాల ఘరానాలో ఉంటూ బిచ్చమెత్తుకునే ఓ వ్యక్తి వృత్తాంతం ఈ నాటకకథ. కొజ్జాపెద్ద(యజమాని) అధీనంలో బానిసగా బతికే సాంప్రదాయక నపుంసకుల దీనగాథకు అద్దంపట్టిన నాటకమిది. పుట్టుకరిత్యానో, పెరిగేదశలోనో ఏర్పడ్డ లోపానికి తల్లిదండ్రులు అసహ్యించుకుని వదిలేస్తేనో ఈ దురవస్థకు గురైనవారి కథావ్యథ ఇది. ఈ ఘరానాల్లో చిక్కుకుని దుర్భరంగా, అక్రమవ్యభిచారం(స్వలింగసంపర్కం) చేయాల్సివస్తున్నా వాటిని వదిలి వెళ్లలేక కునారిల్లేవారి దయనీయగాథ ఈ నాటకం.

ఒక విలక్షణమైన కథావస్తువుతో అత్యంత కళాత్మకంగా, ప్రేక్షకుల్ని కదిలించివేయగలిగేంత ప్రతిభావంతంగ్గా న్యూఢిల్లీ 'నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా' వారు మన రాష్ట్ర రాజధానిలో ఇటీవల ప్రదర్శించారు. మచ్ఛేంద్ర మోరే రచించిన ఈ నాటకం వామన్ కెంద్రే దర్శకత్వంలో "జానేమన్" గా ప్రదర్శితమైంది.

వీరిని హిందీలో "హిజా" అంటారు. ఇళ్లల్లో కొత్తగా పిల్లలు పుడితేనో, ఏదన్నా బంగారం షాపులాంటి వ్యాపార సంస్థలు ప్రారంభిస్తుంటేనో వీరు గుంపుగా వచ్చి, ఆడిపాడి 'ఇనాము'లడుక్కుని పోతారు. ముంబయ్, ఢిల్లీ , ఉత్తరభారతం(లక్నో)లాంటి ఈ కేంద్రాల్లో ఈ 'హిజ్రాలు" ఎక్కువగా కనిపిస్తారు. ఉత్తరప్రదేశ్ శాసనసభ్యులుగా కూడా ఒకరు ఎన్నికయ్యారు. హైదరాబాద్ బస్సుల్లో, రైళ్లల్లో వీరు మనకు తరుచూ కనిపిస్తూంటారు.

ప్రకృతిరిత్యా మగతనం లోపించినవారు, పేదకుటుంబాల్లో అనాదరణకు లోనైనవారు, కొందర్ని పిల్లలుగా ఉండగా ఎత్తుకొచ్చి కొజ్జాలుగా మార్చబడినవారు ఇలాంటివాటిల్లో ఇరుక్కుపోతారు. కాయకష్టం చేసి బతకరు, ఆసుపత్రులకు వచ్చి కొత్తగా ఎవరికైనా పిల్లలు పుడితే కానుకలుగా డబ్బులిచ్చేవరకూ వదలరు. ఈ హిజ్రాలకు ఒక ఆరాధ్యదేవత "హిరావల్" ఉన్నారు. ఇతడు అర్జునుడి కుమారుడని ప్రతీతి.

ఈ నాటకం కథ విషయానికొస్తే...అది ఒక కొజ్జాల శిబిరం(ఘరానా). పదిమంది ఆశ్రితులు, వారికి పెద్దగా అధిపతమ్మ. కొత్తగా వచ్చిన ఆడామగా కాని అబ్బాయిల స్త్రీత్వ పోకడలు, ఇంటినించి పారిపోయి వచ్చి వీరికి చిక్కితే, వారి అంగవిచ్ఛేదనం చేసి తమలో కలుపుకోవడం... ఇలాంటివన్నీ ఆ ఘరానాల్లో అలవోకగా సాగిపోతుంటాయి. వారిలో ఒక చదువుకున్న యువకుడుంటాడు. భిక్షటన చేయనని మొరాయిస్తాడు. ఒక శ్రీమంతుడొచ్చి ఈ కొత్త కొజ్జాతో వివాహం చేసుకుంటానని మోసగిస్తాడు. కొన్నాళ్ల తరువాత రావడం మానేస్తాడు. గత్యంతరం లేక వ్యభిచారపు కూపంలోకి నెట్టబడటం, చివరకు తిరుగుబాటు, యజమాని నిర్బంధం, పశ్చాత్తాపం....ఇలా వారి జీవితాలలా కునారిల్లిపోకుండా ఏవన్నా మార్పు జరగాలనే ఆకాంక్ష ఈ నాటకం వ్యక్తీకరిస్తుంది.

ఈ నాటక ఇతివృత్తం ఎంతగా కదిలించివేస్తుందో, అంతగా కళాకారుల(అందరూ మగవారే) అభినయం మనల్ని ముగ్ధుల్ని చేస్తుంది. వారి దీనావస్థకు కన్నీరు పెట్టకుండా ఉండలేం. చౌరాస్తాలో అడుక్కుతినే కొజ్జాల తిరుగుబాటుతో ఈ నాటకం ఆశావహ ముగింపు పలికింది.

కానీ నిజజీవితంలో అలాంటి స్థితి కనుచూపుమేరల్లో కానరావడంలేదు. ఈ వలయంలోకి వచ్చినవారు అంతతేలిగ్గా బయటపడలేరు. నిర్బంధ వ్యభిచారంతో రోగాలంటుకుని ఆదుకునేవారు లేకపోవడం, ప్రతీ ముసలి కొజ్జా కొత్తగా పిల్లల్ని తీసుకొచ్చి కొజ్జాలుగా మార్చే దుర్మార్గ మోసాలు చాలా పగడ్బందీగా ఉంటాయి. అడిగేవారుండరు. పోలీసుల లావాదేవీలుంటాయి. ముంబయ్‌లాంటి మహానగరాల్లో "వీరి ప్రపంచం" ఒక "మాయా దౌర్జన్యం". కొద్దోగొప్పో స్వచ్ఛంద సంస్థలే వీరిని పట్టించుకుంటున్నాయి. సమాజంలో ఓ విలక్షణమైనవారైన వీరి బతుకుల్లోని గతుకుల్ని ఎంతో కళాత్మకంగా, మరెంతో సానుభూతి కలిగేవిధంగా మలిచిన కళాకారులు...మన చుట్టూ ఉన్న సినిమాను మరిపింపజేశారు. అంతగా కళ్లెదుట రంగస్థలిపై చక్కగా ప్రదర్శించారు.

❖

అవీ... ఇవీ

ప్రిస్క్రిప్షన్

కాళ్ల మీద పడుతుందని
కడుపు చించుకోకు
కత్తి చేసే గాయానికి
డాక్టరు వృత్తి చేసే బిల్లు చెల్లింపుకు
గురికాకు

నీలాగే స్పందిస్తారని
మనసు్స విప్పి మాట్లాడకు
ఈర్ష్య చేసే దారుణానికి
నీచవృత్తి ప్రవృత్తుల పోట్లకు బలికాకు
మనవాళ్ళే కదాని
ఆలినీ, పిల్లలనీ
శృతి మించి ప్రేమించకు
వాళ్ల తెలిసీ తెలియని తనాలు తెచ్చే
కష్టాలకు
బాధ్యత, బాధ్యత అంటూ
నవ్వులపాలు కాకు
"సంయమనం" అని రాసిన
మందు చీటీ
నేటి ప్రిస్క్రిప్షన్

డా॥ నాగినేని భాస్కరరావు

ఆ మామ్మకు అన్నప్రాసన

"మా మామ్మకు మళ్లీ అన్నప్రాసన చేస్తున్నాం. మీరంతా దావతుకి రావాలి" అంటూ...పశ్చిమ బెంగాల్‌కి చెందిన పరిబక్ష షేక్ తన దగ్గర బంధువలందర్నీ పిలుస్తున్నాడు.

అది పశ్చిమబెంగాల్‌లోని క్రిష్ణనగర్. ఒక సాధారణ కుటుంబంలోని ఛమియా బేవాఁ కి నిండా నూటపన్నెండేళ్లు...

ఈ వయస్సులో కూడా ఆమె ఒక్కనాడు కూడా నడుం పట్టుకు నడిచిన దాఖలాగానీ...ఒరే అబ్బాయీ...ఒంట్లో బాగోలేదు అన్న మాటే అని గాని ఎరగదు.

ఆమెకు ఇటీవలే మళ్ళీ పాల పళ్ళు వచ్చాయి అని ఆశ్చర్యపోవటం ఒక వంతైతే మామ్మగారికి అన్నప్రాసన చేయడం అందరి నోటా చెప్పుకొనే వింత కబురైంది.

సండే డెస్క్

అందం సంగతటుంచండి... ఒళ్లంతా గ్లోబ్‌వార్మింగ్ జ్వరంతో కాగిపోతోంది
సునామీ పోటుతో అన్నీ అతి అయి నిస్సత్తువావహించింది టాక్సిక్ విషపదార్థాల ఎడాపెడా విసర్జనతో
ఏకంగా కేన్సరే సోకింది పచ్చపచ్చని ఆరోగ్యం, నులివెచ్చని పర్యావరణం, సకలప్రాణికోటి సౌఖ్యం
ఈ గగన కుసుమమైన నాకే...గగనకుసుమమా...?!

విజ్ఞాన వీచిక

ఎస్. వెంకట్రావు

ప్లూటో గ్రహయానం

అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ (నాసా) అనుకున్నది అనుకున్నట్లు జరిగితే వచ్చే ఏడాది ప్రారంభంలో మానవజాతి మరో అంతరిక్ష విజయంవైపు దూసుకుపోతుంది. ఇప్పటికీ మిస్టరీగా మిగిలి ఉన్న సౌర్యకుటుంబపు ఆఖరి గ్రహం-ప్లూటో-మీదికి వచ్చే ఏడాది జనవరి లేదా ఫిబ్రవరి నెలల్లో నాసా ఒక వ్యోమనౌకను ప్రయోగించనున్నది. ఈ వ్యోమనౌక పేరు "న్యూ హొరిజన్స్". కేవలం పియానో అంత సైజులో ఉండే ఈ వ్యోమనౌక నిర్మాణానికి అమెరికా ప్రభుత్వం 2003లో అనుమతి జారీ చేసింది. అమెరికాలోని జాన్స్ హాప్కిన్స్ యూనివర్సిటీ అప్లయిడ్ ఫిజిక్స్ లేబరేటరీలో "న్యూ హొరిజన్స్" తుదిమెరుగులు దిద్దుకుంటోంది. ప్రయోగానికి ప్రభుత్వం నుండి తుది అనుమతి కోసం వేచిచూస్తున్న ఈ వ్యోమనౌకను వచ్చే జనవరి 17 ఫిబ్రవరి 14 మధ్య కేప్ కానవెరాల్ లోని వైమానిక దళ అంతరిక్ష ప్రయోగకేంద్రం నుండి ప్రయోగిస్తారు. అట్లాస్-5 రాకెట్ వ్యోమనౌకను అంతరిక్షంలోకి తీసుకుపోతుంది.

"న్యూ హొరిజన్" వ్యోమనౌక ఇప్పటివరకు మానవుడు ప్రయోగించిన అంతరిక్షవాహనాల్లో అత్యంత వేగంగా ప్రయాణించే నౌకగా చరిత్ర సృష్టిస్తుందని శాస్త్ర వేత్తలు చెబుతున్నారు. ప్రయోగించిన తొమ్మిది గంటల్లో ఈ వ్యోమనౌక చంద్ర గ్రహ కక్ష్యను దాటి పోతుంది. 13 మాసాల తరువాత సౌరకుటుంబంలో అతి పెద్దదైన గురుగ్రహాన్ని దాటుకుని పోతుంది. నౌక ప్లూటో గ్రహాన్ని 2015వ సంవత్సరం నాటికి చేరుతుంది. విశేషమేమిటంటే "న్యూ హొరిజన్స్" నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న అంతరిక్ష శాస్త్ర వేత్త అలాన్ స్టెర్న్ వయసు ఈ ప్రాజెక్టు ప్రారంభించే నాటికి అంటే 2003కి 45 ఏళ్లు. వ్యోమ నౌక ప్లూటోను చేరేనాటికి ఆయన షష్టి పూర్తికి దగ్గర పడతాడు. ఇన్నాళ్ల నిరీక్షణా? అనుకోకండి. ఆ మహాద్భుతాన్ని చూడ్డానికి అంతకాలం ఎదురు చూడ్డం ఏమంత బాధాకరమైన విషయం కాదంటున్నాడాయన.

ఫిబ్రవరి 14 లోగా వ్యోమనౌకను ప్రయోగిస్తే అది 2007 ప్రారంభానికి గురుగ్రహం దాటుకుంటూ వెళుతుంది. గురుగ్రహం గురుత్వాకర్షణ శక్తి వ్యోమనౌకను ఆకర్షించి ప్లూటోవైపు నెడుతుంది. దాని వల్ల వ్యోమనౌకకు అయిదేళ్ల ప్రయాణ కాలం కలిసి వస్తుంది. 1050 పౌండ్ల బరువుండే ఈ వ్యోమనౌకలో ఒక ఇన్‌ఫ్రా రెడ్, అల్ట్రావయోలెట్ స్పెక్ట్రోమీటర్, ఒక మల్టీ కలర్ కెమెరా, మరో లాంగ్ రేంజ్ టెలిస్కోపిక్ కెమెరా, రెండు పార్టికిల్ స్పెక్ట్రో మీటర్లు, స్పేస్ డస్ట్ కనుగొనే పరికరం ఒకటి, కొన్ని రేడియో పరికరాలు ఉంటాయి. వ్యోమనౌక 2015లో ప్లూటోను చేరుకున్నాక ప్లూటోనూ దాని చందమామ అయిన 'చారన్'నూ అయిదు నెలల పాటు దగ్గరి నుండి పరిశోధిస్తుంది. ప్లూటో-చారన్‌ల గ్రహోపరితలాలను ఫోటోలు తీసి భూమికి పంపుతుంది. ముఖ్యంగా వాటి ఉపరితలం మీది వాతావరణం ఎలా ఉంటుందో తెలిపే సమాచారం భూమికి పంపుతుంది. ఈ పరిశోధనలన్నీ చేయాలంటే 2015 వరకు వ్యోమనౌకలో విద్యుత్తు ఉండాలి. అందుకోసం గాను వ్యోమనౌక ప్రయాణ కాలంలో దాన్ని నిద్రావస్థలో ఉంచుతారు. వ్యోమనౌకలోని సింగిల్ రేడియో ఐసోటోపిక్ థెర్మో ఎలక్ట్రిక్ జనరేటర్ నుండి దానికి విద్యుత్తు అందుతుంది. 100 క్యాండిల్ బల్బు వెలిగే విద్యుత్తుతో వ్యోమనౌక పనిచేయగలుగుతుంది. వ్యోమనౌక ప్లూటో గ్రహాన్ని చేరుకున్న తరువాత జనరేటర్ ఆపరేట్ చేస్తారు.

మన సౌరకుటుంబంలోని తొమ్మిది గ్రహాల్లో ఇప్పటివరకు మానవ నిర్మిత వ్యోమనౌక చేరని ఏకైక గ్రహం ప్లూటో మాత్రమే. నిజానికి ప్లూటోది అంతా విచిత్రమైన చరిత్ర. ఇది గ్రహమా కాదా అన్న విషయంపై నిన్నటి వరకు అనేక వివాదాలు నడిచాయి. చివరికి ప్లూటో అసలు గ్రహం కాదని. సూర్యకుటుంబానికి దూరంగా విసిరేసినట్లున్న ఒక మంచుగోళం



మాత్రమేనని ఎక్కువ మంది శాస్త్ర వేత్తలు తేల్చేశారు. వీరు ఇలా చెప్పడానికి అనేక కారణాలున్నాయి. సూర్యుని చుట్టూ పరిభ్రమించే గ్రహాల్లో రెండు రకాలున్నాయి. మొదటి రకాన్ని టెర్రెస్ట్రియల్ గ్రహాలు అంటారు. బుధుడు, శుక్రుడు, భూమి, అంగారకుడు ఈ కోవలోకి వస్తాయి. ఇవి చిన్నవి. సూర్యునికి దగ్గరగా ఉంటాయి. అందువల్ల వీటి వాతావరణ పరిస్థితుల్లో అనేక పోలికలుంటాయి. ఇక రెండో రకాన్ని ఔటర్ గ్రహాలు అంటారు. ఇవి చాలా పెద్దవి. గురుగ్రహం, శని, యురేనస్, నెప్ట్యూన్‌లు ఈ కోవలోకి వస్తాయి. ఈ గ్రహాలు సూర్యుని నుండి దూరంగా ఉంటాయి. అయితే సూర్యునినుండి అత్యంత దూరంగా ఉన్న ప్లూటో ఔటర్ గ్రహాల మాదిరిగా కాకుండా సైజులో చిన్నదిగా ఉండడం, అన్ని గ్రహాలూ ఉన్న తలం (ప్లేన్)లో ప్లూటో లేకపోవడం వల్ల శాస్త్రవేత్తలు దీన్ని గ్రహం కాదని కేవం ఘనీభవించిన ఒక మంచుగోళం మాత్రమేనని నిర్ధారిస్తున్నారు. మరి మనం అష్ట గ్రహాలు అనకుండా నవగ్రహాలు అని ప్లూటోను కూడా కలిపి ఎందుకు చెబుతున్నాం అంటే శాస్త్రవేత్తలు అలా చెప్పమన్నారు. కారణం ఇప్పటికే ప్రజల్లో నవగ్రహాల గురించి ముద్రపడి పోయింది. నవగ్రహాలు ప్రజా సంస్కృతిలో భాగమైనాయి. ఇప్పుడు దాన్ని మార్చడమెందుకు అని వారు వివరణ ఇస్తున్నారు.

ప్లూటో గ్రహం 2300 కిలోమీటర్ల వ్యాసం కలిగి ఉంటుంది. 6.4 రోజులకొకసారి తన చుట్టూ తాను తిరుగుతుంది. అంటే భూమి మీద 6.4 రోజులు ప్లూటో మీద ఒక రోజన్నమాట. సూర్యుని చుట్టూ ఇది 248 ఏళ్లకొకసారి తిరుగుతుంది. ప్లూటో ఎంత చిన్నదంటే భూమి ఘనపరిమాణంలో ఇది 0.2 శాతం ఉంటుంది. భూమి వ్యాసంలో 18 శాతం మాత్రమే ఉంటుంది. సూర్యుని నుండి భూమి కన్నా సుమారు 40 రెట్ల హెచ్చు దూరంలో ఉంటుంది. అందువల్ల ఈ గ్రహం మీద సహజంగానే వాతావరణం పూర్తిగా గడ్డకట్టి ఉంటుంది. 1999లో ప్లూటో సూర్యునికి దగ్గరగా వచ్చి అక్కడి నుండి దూరంగా వెళ్లిపోవడం ఆరంభించింది.

"న్యూ హొరిజన్స్" 2015 నాటికి ప్లూటో చేరి అక్కడినుండి దాని ఏకైక చందమామ చారన్‌ను పరిశోధించి అక్కడినుండి క్యూపర్ బెల్ట్ లోని గోళాలు, గ్రహశకలాలను పరిశోధిస్తుంది. క్యూపర్ బెల్ట్ అనేది నెప్ట్యూన్ తరువాత వేలాది గ్రహశకలాలతో కూడిన ప్రాంతం. ఈ బెల్ట్‌లో సుమారు లక్ష గోళాలు, గ్రహశకలాలు ఉన్నాయని అంచనా. ఈ శకలాల్లో కొన్ని 100 కిలోమీటర్ల వ్యాసం గలిగినవి కూడా ఉన్నాయి. సౌరకుటుంబంలో ఇటువంటి ఒక పదార్ధ రాశి ఉందని యాభై ఏళ్ల క్రితం గెరాల్డ్ క్యూపర్ అనే శాస్త్రవేత్త చెప్పాడు. 1992లో ఈ బెల్ట్‌లో తొలి గ్రహశకలాన్ని కనుగొన్నారు. తరువాత అనేక వేల గ్రహశకలాలు కనిపించాయి. దాంతో దీనికి క్యూపర్ పేరు పెట్టారు. సౌర కుటుంబంలో ఇటువంటి మరో గ్రహశకల వ్యవస్థ అంగారక గ్రహానికీ, గురుగ్రహానికీ మధ్య ఉంది. దీన్ని ఆస్టరాయిడ్ బెల్ట్ అంటారు. ఇక్కడ కూడా కొన్ని వేల గ్రహశకలాలు ఉండి సూర్యుని చుట్టూ తిరుగుతుంటాయి. అప్పుడప్పుడు ఇవే కక్ష్య తప్పి భూమిని చేరుతుంటాయి. భూ వాతావరణం లోకి వచ్చి మండిపోతుంటాయి. వీటినే మనం ఉల్కలు అంటున్నాం.

మొత్తం మీద వచ్చే జనవరి, ఫిబ్రవరి నెలల్లో ప్రయోగించబడే "న్యూ హొరిజన్" ప్లూటో గురించి ఇప్పటివరకు మనకు తెలియని అనేక విషయాలు తెలుపుతుందనడంలో సందేహం లేదు. హబుల్ టెలిస్కోపు తీసిన అస్పష్టమైన ఫోటో మినహా శాస్త్ర వేత్తలకు ప్లూటో గురించి, ముఖ్యంగా దాని వాతావరణం గురించి ఏమంత పెద్దగా తెలియదు. ఈ లోటును ఇప్పుడు "న్యూ హొరిజన్" తీస్తుందనడంలో సందేహం లేదు.

❖

కొత్త పుస్తకాలు

బాలల మనస్తత్వశాస్త్రం

పరీక్షల్లో ఒత్తిడి, పాఠ్యక్రమాల నిస్సారత, ట్రాన్స్‌ఫర్ల భయంతో ఉపాధ్యాయులు ఉత్సాహంగా తమ బాధ్యతను నెరవేర్చగలరా? వారికి సరియైన ప్రేరణ, ఉత్సాహం ఎక్కడినుంచి వస్తుంది ? యథార్థ విద్యాపరిస్థితులను విశ్లేషించే గిజుభాయికి ఉపాధ్యాయుల పరిమితులు, ఇబ్బందులు తెలుసు. యాంత్రికత చోటు చేసుకున్న విద్య పిల్లలు పడే బాధలు ఆయన చూడలేక పోయారు. పిల్లల మనసును, వాళ్ళ మనస్తత్వాన్ని విశ్లేషించి పిల్లల మనసులు గెలుచుకునే ప్రయత్నాన్ని "మీరు ఉపాధ్యాయులైతే" లో చక్కగా వివరించారు. ప్రాథమిక పాఠశాలల్లో చిన్న విద్యార్థులకు వారికి అనువైన భాషా శిక్షణ ఎప్పుడు, ఎలా ఇవ్వాలి అనే అంశాలపై చక్కగా వివరించారు. ఒక శాస్త్రీయమైన, భాషా, మనస్తత్వ శాస్త్రాల అనుగుణమైన కొత్త ప్రణాళికకు మారు పేరే "ప్రాథమిక భాషా శిక్షణ". ఇందులో ప్రాథమిక పాఠశాలల్లో భాషా శిక్షణ పఠనం, లేఖనం, పద్యా శిక్షణ, వ్యాకరణ శిక్షణ పేరిట నాలుగు విభాగాలుగా విభజించి వివరించారు. దానికి సంబంధించి ఎన్నో విషయాలు "ప్రాథమిక స్థాయిలో మాతృభాషా శిక్షణ" ఎంతగానో తోడ్పడుతాయి.

బాలల పట్ల ఉపాధ్యాయుల మనస్సులో సానుభూతి కలిగిన తర్వాత శిక్షణ కొరకు గట్టిగా ప్రయత్నించడం ప్రారంభిస్తారు. ఆ ప్రయత్నం ఏ దిశలో కొనసాగాలి ? దానికి సంబంధించిన చర్చ, విద్యా సిద్ధాంతాల గంభీరవిమర్శ ఈ పుస్తకంలో వుంది. ఒక చక్కటి ఉపాధ్యాయునికి మూడు విషయాలు అత్యంత అవశ్యాలు– బాలల పట్ల ప్రేమ, పద్ధతుల పరిజ్ఞానం, సిద్ధాంతాల అవగాహన. ఈ మూడింట సమన్వయం "బాలల శిక్షణ"లో చూడవచ్చు. ఈ మూడు పుస్తకాలు ఉపాధ్యాయులకు, విద్యావేత్తలకు ఎంతో ఉపయోగకరం.

కె.పి. అశోక్ కుమార్

"గిజుభాయి సమగ్రసాహిత్యం"-3 (మీరు ఉపాధ్యాయులైతే, ప్రాథమిక భాషా శిక్షణ, బాలల శిక్షణ. వెల 80/-, పేజీలు: 283, ముద్రణ. ప్రతులకు, ప్రజాశక్తి బుక్ హౌస్, అన్ని బ్రాంచీలలో దొరుకును



సినిమా - టీ.వి.

ఒక సామాజిక పరిశీలన

చొప్పర బాలకోటయ్య

వెల : 10/-, పేజీలు : 39

ప్రతులకు :

అన్ని ప్రధాన పుస్తక కేంద్రాలలో

దొరుకును

స్వీకారం

గయోపాఖ్యానము

చిలకమర్తి లక్ష్మీనరసింహము

వెల 30/-

పేజీలు : 114

ప్రతులకు :

విశాలాంధ్ర

బుక్‌హౌస్‌లో దొరుకును

కవిత్వంపై పరిశోధన గ్రంథం

తెలుగు భాషాసాహిత్యాల పరిశోధన అంతంత మాత్రంగా ఉంది. వాటి తాలూకు ప్రచురణ మరీ మందకొడిగా వుంది. విశ్వవిద్యాలయాల్లో సమాజానికి పనికొచ్చే పరిశోధనాంశాలు నానాటికీ తీసికట్టుగా తయారవుతున్నాయి.

ఈ నేపథ్యంలో కవి, సబ్ రిజిస్ట్రార్ లంకా వెంకటేశ్వర్లు తన ఎం.ఫిల్ పరిశోధనని 126 పేజీల గ్రంథంగా తీసుకొచ్చారు. దానిపేరు "సమకాలీన కవిత్వంలో ప్రతీకలు–భావ చిత్రాలు". తెలుగు కవిత్వంలో వచ్చిన అభివ్యక్తి పరిణితిని పట్టి చూపాడు పరిశోధకుడు. తెలుగుకవుల శైలీ విన్యాసం సామాన్యమయింది కాదు. వెయ్యేళ్ల తెలుగు సాహిత్యం చేయలేని పనిని ఏడుపదుల "వచన" కవి ఎంచక్కా చేశాడు. శ్రీశ్రీ బతికుంటే ఇంత గొప్ప శిల్పాన్ని అందించేవాడా అనిపించేంతగా ఎదిగాడు తెలుగు కవి. పాశ్చాత్య సాహిత్య ఆకలింపు తెలుగునాట శిల్పానికి కొత్త పునాదులు ఏర్పడ్డాయి. ఫ్రెంచి, ఇంగ్లీష్ కవిత్వాల అధ్యయనంతో తెలుగుజాతి అతి నవ్యకవితా ధోరణి, ప్రయోగవాద కవిత్వం పుచ్చుకొచ్చాయి. పంథొమ్మిదో శతాబ్దంలో ఫ్రెంచి కవిత్వంలో ప్రతీకవాదం (సింబాలిజం) బయల్దేరింది. మలార్మే, బాడ్‌లేక్, వెర్లీన్‌లు ప్రతీకలతో తాత్వికతను పండించారు.

ఆరుద్ర 'ఇసుక గడియారం', అజంతా 'చెట్టు కూలుతున్న దృశ్యం', బైరాగి, 'మేలుకొన్నవాడు' శ్రీరంగం నారాయణబాబు, 'గడ్డిపరకలు', ప్రతీక కవిత్వానికి పరాకాష్ట 1912లో ఎజ్రాపౌండ్, టి.ఇ. హ్యూమ్, 'ఇమేజిజం', (భావచిత్ర వాదం) ప్రవేశపెట్టినా అంతకు ముందే జపాను కవితల్లో ఈ ధోరణి లేకపోలేదు. శ్రీశ్రీ బాటసారి... విశ్వనాథ "కోకిలమ్మ పెళ్ళి", "కృష్ణశాస్త్రి" ఏకాంత సేవలలోని భావ చిత్రాలు పాఠకులకి గొప్ప అనుభూతిని అందచేస్తాయి.

పీహెచ్‌డీకీ, డి.లిట్‌కి సంబంధించిన విషయం కావటంతో లంకా పరిశోధనా గ్రంథం రేఖామాత్రంగానే సాగింది. తొంభైల తర్వాత కవిత్వంలో పెరిగిన శిల్ప స్పృహ'' అన్న పరిశీలన ఎన్నదగింది. కొల్లేరు గురించి ప్రస్తావించినపుడు 'వలస పిట్ట', దీర్ఘకవితను రచించిన జి. మాల్యాద్రిని మరిచారు.

మినీ కవిత్వంలో ప్రతీకల్నీ, అందరికన్నా సమర్థంగా చొప్పించిన కందుకూరి శ్రీనివాస్‌ని ఉటంకించలేదు. దిగంబర కవిత్వంలాంటి ప్రస్తావనల్లో సంవత్సరాలు (1965–68) తప్పించటం వల్ల సమగ్రత దెబ్బతింది.

"ప్రతీక, భావచిత్రం కవిత్వానికి ఎప్పుడూ గాఢతనిచ్చే అంశాలే" అంటూ ముగించారు లంకా ఎంపిక చేసుకున్న విషయం దృష్ట్యా కొత్త పుంతలు తొక్కినందుకు వారిని అభినందించాలి. కవులంతా తిరిగేయాల్సిన పుస్తకం.

- స శ్రీ

సమకాలీన కవిత్వంలో ప్రతీకలు-భావచిత్రాలు
వెల 50/-, పేజీలు: 117, ప్రతులకి: లంకా వెంకటేశ్వర్లు,
40 బి, అల్లసాని పెద్దన వీధి, అశోక్ నగర్, ఏలూరు

తోటకూర, శనగపప్పు వడ

కావలసిన వస్తువులు

శనగపప్పు	:	రెండు కప్పులు
తోటకూర తరుగు	:	రెండు కప్పులు
పచ్చిమిర్చి పేస్టు	:	రెండు టీ స్పూన్లు
కారం	:	ఒక టీ స్పూన్
ఉప్పు	:	తగినంత
ఉల్లి తరుగు	:	రెండు కప్పులు
శనగపిండి	:	పావుకప్పు
అల్లం, వెల్లుల్లి పేస్టు	:	ఒక టీ స్పూన్
నూనె	:	తగినంత

తయారుచేసే విధానం

శనగపప్పు నాలుగు గంటలు నీళ్ళలో నానబెట్టి జల్లెడలో వేసి కొంచెం పప్పు తీసి శనగపిండిలో వేసి మిగతా పప్పు బరకగా రుబ్బి తీయాలి. తోటకూర తరుగు, ఉల్లి తరుగు, పచ్చిమిర్చి కారం, కారం, ఉప్పు అన్నీ వేసి వడల పిండిని కలపాలి. తరువాత బాండీలో నూనెపోసి కాగిన తరువాత ఈ పిండిని చిన్న చిన్న వడలుగా తట్టి వేయాలి. వీటిని వేడిగా తింటే చాలా రుచిగా ఉంటాయి. తోటకూర వేసి చేయడం వల్ల ఇవి ఆరోగ్యానికి కూడా మంచిది.

రుచి

మార్బుల్ ఉప్మా

కావలసిన వస్తువులు

బియ్యప్పిండి	:	రెండు కప్పులు
తాలింపు గింజలు	:	పావు కప్పు
పెసర పప్పు	:	ఒక కప్పు
శనగపప్పు	:	రెండు టీ స్పూన్లు
పచ్చిమిర్చి పేస్టు	:	రెండు టీ స్పూన్లు
కొబ్బరి తురుము	:	అర కప్పు
నూనె	:	తగినంత
పసుపు	:	పావు టీ స్పూన్
కరివేపాకు	:	పది రెబ్బలు
కొత్తిమీర తరుగు	:	పావు కప్పు
ఉల్లి తరుగు	:	ఒక కప్పు

తయారుచేసే విధానం

పెసర పప్పు, శనగపప్పు నానబెట్టి రుబ్బుకోవాలి. ఒక మందపాటి పాత్రలో రెండు కప్పుల నీళ్ళు పోసి కొంచెం ఉప్పు వేసి మరిగించి బియ్యప్పిండిని మెల్లగా పోస్తూ బాగా కలపాలి. కొంచెం సేపు కలిపి బాగా ఉడికించి తీసి వేయాలి. ఈ పిండిని బాగా మెదాయించి ముద్దలా చేసి చేతికి నూనె రాసుకొని చాలా చిన్న ఉండలుగా చేసి పాలకాయల మాదిరిగా చేసి వాటిని కుక్కర్‌లో గాని, ఇడ్లీ పాత్రలో గాని పెట్టి ఉడికించాలి. బాండీలో నూనె వేడిచేసి తాలింపు గింజలను, రెండు ఎండు మిర్చి వేసి వేగిన తరువాత కరివేపాకు, పసుపు వేసి పెసర పప్పు, శనగపప్పు ముద్దను బ్రౌన్ కలర్ వచ్చే వరకు వేయించి ఉల్లి తరుగు, పచ్చిమిర్చి పేస్టు వేసి వేయించాలి. తరువా పచ్చి కొబ్బరి తురుము వేసి మంచి సువాసన వచ్చే వరకు వేయించాలి. అందులో ఉడికించి ఉంచిన పాలకాయలను వేసి బాగా కలపాలి. దానిపై కొత్తిమీర తరుగుతో అలంకరించాలి. ఈ ఉప్మా రెండు రోజుల వరకు నిల్వ ఉంటుంది. ప్రయాణాల్లో చాలా మంది దీనిని చేసుకుంటారు.

తాతయ్య బహుమతి

చూటీ

శ్యాముకు మూడేళ్లు వుంటాయేమో. వాళ్ల అమ్మ సుగుణ పది ఇళ్లల్లో పనిచేస్తుంటుంది. చిన్నవాడు కావడంతో పనికి వెళ్లేటప్పుడు శ్యామును కూడా తనతోపాటే తీసుకెళుతుంది. అక్కడ యజమానులు తమ పిల్లలు ఆడి పడేసిన బొమ్మలను వాడికి ఇస్తుంటారు. సుగుణ పనిచేసినంతసేపు వాడు వాటితోనే ఆడుకుంటుంటాడు.

ఎప్పటిలాగే తల్లితో కలిసి బంటి వాళ్ల ఇంటికి వెళ్లాడు శ్యాము. సరిగ్గా వాడు కూడా శ్యాము వయసు వాడే. అక్కడ బంటి ఓ కుందేలు బొమ్మతో ఆడుకుంటున్నాడు. చూడగానే దాంతో ఆడుకోవాలనిపించింది శ్యాముకు. కానీ బంటి దాన్ని అస్సలు వదలడంలేదు. చంకలో పెట్టుకుని తిరుగుతున్నాడు. అక్కడ వున్నంతసేపూ శ్యాము ఆ బొమ్మ వంకే చూస్తూ కూర్చుండిపోయాడు.

ఇంటికొచ్చాక కూడా వాడి ధ్యాసంతా కుందేలు బొమ్మమీదే వుంది. ఎలాగైనా తానుకూడా ఆ బొమ్మతో ఆడుకోవాలనుకున్నాడు. ఆ సాయంత్రం సుగుణ వంట చేస్తుండగా ఆమె పక్కనే కూర్చున్నాడు శ్యాము. మాట్లాడకుండా కూర్చున్న కొడుకును చూసి 'ఏంట్రా శ్యామూ! అదోలా వున్నావు. రోజూ వసపిట్టలా ఏదో ఒకటి చెప్పి నా చెవులు కోసేవాడివికదా?' అంది.

అప్పుడు మెల్లగా 'అమ్మా... మరీ... మరేమో ... మనం ఇవాళ బంటివాళ్లింటికి పనికి వెళ్లాం కదా. వాడి దగ్గర ఒక కుందేలు బొమ్మ వుంది. నువ్వు చూశావా?'

'లేదురా. నాకు పనే సరిపోయిందికదా'

'నేను చూశానమ్మా! అక్కడ వున్నంతసేపూ దాన్నే చూశాను. ఎంత బాగుందో. అది సరిగ్గా బంటి అంత ఎత్తు వుంది. తెల్లగా, మెత్తగా వుంది. నాక్కూడా... దాంతో ఆడుకోవాలనుంది. రేపు పనికి వెళ్లినప్పుడు దాన్ని నాకు ఇప్పిస్తావా? కాసేపంటే కాసేపు ఆడుకుని ఇచ్చేస్తానంతే. దాన్ని కొంచెంకూడా పాడు చేయను. ఏమ్మా... సరేనా!'

'చూద్దాంలే'

అమ్మ చెప్పిన ఆ మాటకే శ్యాము ఎంతో సంబరపడిపోయాడు. కుందేలు బొమ్మతో ఆడుకున్నట్టే ఊహించుకున్నాడు. కానీ మరునాడు జరిగిన సంఘటన వాడిని చాలా బాధపెట్టింది. ఇంటికి వచ్చాక కూడా దాని గురించే ఆలోచించాడు. 'ఆ... వాడికేగాని ఆబొమ్మ వుందని పెద్ద బడాయి. అస్సలు ఇవ్వనన్నాడు. వాడేనా ఏంటి దాన్ని వదలకుండా పట్టుకుని ఆడుకునేది? నాకూ వుంటే నేనూ అలాగే ఆడుకుంటాను. కానీ... కానీ... నాకు ఎవరు కొనిస్తారు? క్రిస్మస్ పండక్కి క్రిస్మస్ తాత బొమ్మలు ఇస్తాడంటకదా! మొన్న ఎవరో పిల్లలు అనుకుంటుంటే విన్నాను. మరి నాక్కూడా ఇస్తాడా? ఏమో.... ఇంకా పండక్కి నాలుగు రోజులుందికదా' అనుకుంటూ నిద్రపోయాడు.

మరుసటిరోజు ఉదయాన్నే లేవగానే తన పక్కలో చూసుకున్నాడు బొమ్మకోసం. కానీ ఏం కనిపించలేదు. పోనీ క్రిస్మస్‌తాతయ్య మరెక్కడైనా పెట్టాడేమోనని పూరిగుడిసె మొత్తం పదిసార్లు వెతికాడు. ఎక్కడా కనిపించలేదు. దాంతో బాగా నీరసపడిపోయాడు. మరునాడు కూడా అంతే జరిగింది. ఇలా ఉదయాన్నే లేవడం క్రిస్మస్‌తాతయ్య తనకు బొమ్మ ఇచ్చాడేమోనని వెతకడం. బాధపడడం. వాడి దినచర్య అయిపోయింది. కుందేలు బొమ్మ గురించి ఆలోచిస్తూ... బాధపడుతూ.... సరిగ్గా తిండి కూడా తినడం మానేశాడు.

సుగుణ ఇదంతా గమనించి శ్యామును దగ్గరకు తీసుకుని 'నాన్నా శ్యామూ... మనలాంటి పేదోళ్లకు అంత ఖరీదైన బొమ్మలు రావు నాన్నా. ఏవో ఎవరైనా ఇస్తారు చూడు. పాతవి, విరిగిపోయినవి, తునిగిపోయినవి. వాటితో ఆడుకోవాలి. అంతేకాని తిండీతిప్పలు మానేసి ఎదురుచూసినా రావు కన్నా. పద బంటీవాళ్ల ఇంటికి పనికి వెళదాం' అంది.

'అక్కడికెళితే... ఆ బొమ్మను చూస్తే... ఆడుకోవాలనిపిస్తుంది. బంటిగాడేమో ఇవ్వడు. అందుకని ఇక్కడే వుంటాను. నువ్వెళ్లిరాపో' అని చింకి చాపమీద పడుకుండిపోయాడు శ్యాము. అప్పుడుకూడా వాడి ఆలోచనలన్నీ కుందేలు బొమ్మ గురించే. 'రేపే క్రిస్మస్. కనీసం ఈ ఒక్కరోజులోనైనా క్రిస్మస్ తాతయ్య నాకు బొమ్మ ఇస్తాడో లేదో...అయినా క్రిస్మస్‌తాతయ్య పిల్లలకు బొమ్మలిస్తాడన్నమాట నిజం కాదేమో. పొద్దున్నే లేచి చూడాలి' అనుకుంటూ నిద్రలోకి జారుకున్నాడు.

***

ఎంతో ఆశగా నిద్ర లేచాడు శ్యాము. అప్పటికి ఇంకా చీకటికూడా పోలేదు. ఆ మసక వెలుతురులోనే గబగబా బొమ్మకోసం వెతికాడు. ఎక్కడా కనిపించలేదు. ఇంక వాడికి ఎక్కడలేని ఏడుపు వచ్చింది. 'హు...క్రిస్మస్ తాత బొమ్మలిస్తాడన్నమాట అబద్ధం' అనుకుంటూ తనలో తాను కుళ్లి కుళ్లి ఏడవసాగాడు.

ఈలోగా తమ గుడిసె దగ్గరకు ఎవరో రావడం చీకటిలో వాడికి లీలగా కనిపించింది. ఆ వ్యక్తి కుంటుకుంటూ నడిచినట్లనిపించింది శ్యాముకు. అతను గబగబా వచ్చి వీళ్ల గుడిసె ఎదురుగా ఏదో పెట్టి వెళ్లినట్టనిపించింది. వెంటనే లేచి చూస్తే ఏముంది? తనకెంతో ఇష్టమైన మెత్తటి కుందేలు బొమ్మ. వెంటనే దాన్ని సంతోషంగా గుండెలకు హత్తుకుని ఆ వ్యక్తి వెళ్లినవైపు చూశాడు. అక్కడ ఎవ్వరూ కనిపించలేదు. అయితేనేం వాడు సంతోషంగా 'హే... నాకు క్రిస్మస్ తాతయ్య బొమ్మ పంపాడు. అచ్చంగా నాకోసం బొమ్మ పంపాడు' అంటూ గంతులేశాడు.

కానీ ... ఆ బొమ్మ ఇచ్చింది ఎవరో కాదనీ, తమ గుడిసెకు ఎదురుగా... చెట్టుకింద వుండే ముసలి బిచ్చగాడేననీ శ్యాముకు తెలీదు. తన చివరిదశలో ఉపయోగపడతాయని దాచుకున్న డబ్బుతో ఆ బొమ్మ కొని ఇచ్చాడని కూడా శ్యాముకు తెలీదు.